వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 143 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | నవంబర్ 2024 | వెల : రూ 10/-




## రాహుల్ మాట ప్రకారం కులగణన

- సామాజికన్యాయం రాహుల్ ఆశయం
- కులగణన సదస్సులో సిఎం రేవంత్ వ్యాఖ్య

హైదరాబాద్,

భారత్ జోడో యాత్ర ఎంతో మందిని కదిలించిందని కులగణన సంప్రదింపుల సమావేశంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేస్తున్నామని అన్నారు. ఇందిరా గాంధీ

-మిగతా 3 లో

# తెలంగాణ కులగణన దేశానికే ఆదర్శం

- కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం
- నష్టపోతున్న కులాలకు ప్రాతినిధ్యం దక్కుతుంది
- కులగణన అవసరాన్ని పార్లమెంట్‌లోనే ప్రస్తావించా
- కులగణన పేరు చెబితేనే ప్రధాని మోడీ విమర్శలు
- హైదరాబాద్ సదస్సులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ వ్యాఖ్యలు

హైదరాబాద్,

కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంటులో విపక్షనేత రాహుల్ అన్నారు. కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన

-మిగతా 3 లో







## వరంగల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

విజన్ 2025 పేరుతో మాస్టర్ ప్లాన్ రూపకల్పన

మంత్రిపొంగులేటి కీలక ప్రకటన

హైదరాబాద్,

మౌలిక వసతుల అభివృద్ధితో పాటు, ఆధునిక టెక్నాలజీని కూడా జోడించి వరంగల్ నగరాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దనున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్

-మిగతా 3 లో

# సమగ్ర కుటుంబ సర్వేకు సర్వం సిద్ధం




- రాష్ట్రంలో మరోమారు సమగ్రసర్వే
- నేటి నుంచే వివరాల సేకరణకు రంగం సిద్ధం
- ఆస్తులు అప్పులు మొదలు కుటుంబ వివరాల సేకరణ
- వివరాలన్నీ గోప్యంగా కంప్యూటరీకరణకు చర్యలు

హైదరాబాద్,

రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వేను ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. సర్వేలో భాగంగా ఇంటింటికీ వెళ్లి మొత్తం 56 ప్రధాన ప్రశ్నలు వేస్తారు. వాటిలో కొన్నింటికి ఉప ప్రశ్నలు వేసి ప్రతి కుటుంబం నుంచి సమగ్రంగా సమాచారాన్ని సేకరించాలని ప్రభుత్వం గణకులకు నిర్దేశిరచింది. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను

-మిగతా 3 లో





## ఏకపక్షంగా ఆస్తుల స్వాధీనం కుదరదు

అన్ని ఆస్తులను సమాజ ఆస్తులుగా గుర్తించలేం

సుప్రీం కోర్టు ధర్మాసనం చారిత్రక తీర్పు

న్యూఢిల్లీ,

ఏకపక్షంగా వ్యక్తుల ఆస్తులను స్వాధీనంచేసుకునే హక్కు ప్రభుత్వాలకు లేదని, ప్రైవేటు ఆస్తుల స్వాధీనం విషయంలో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. ప్రైవేటు యాజమాన్యంలోని అన్ని ఆస్తులను ఉమ్మడి ప్రయోజనం కోసం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవడానికి వీలులేదని తేల్చిచెప్పింది. ఈ మేరకు 8:1 మెజారిటీతో సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. అయితే కొన్ని

-మిగతా 3 లో



## 25నుంచి పార్లమెంట్ సమావేశాలు

కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడి

న్యూఢిల్లీ,

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నవంబర్ 25 నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం వివరాలు

-మిగతా 3 లో

# సరస్వతీ ప్లాంట్ భూములకు రక్షణ



- బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- పవర్ ప్రాజెక్ట్ పేరుతో 400 ఎకరాల అటవీభూముల స్వాధీనం
- డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ భరోసా

నరసరావుపేట,

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుటుంబానికి చెందిన సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ భూములకు సంబంధించిన బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. మంగళవారం పల్నాడు జిల్లాలోని మాచవరం మండలం.. వేమవరం, చెన్నాయపాలెం గ్రామాల్లోని సరస్వతి పవర్ ప్లాంట్ భూములను ఆయన పరిశీలించారు.

-మిగతా 3 లో



## కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో 36 మంది మృతి

- ఏడునెలల్లో 600 మందికిఫుడ్ పాయిజనింగ్
- గురకుల పాఠశాలల్లో కనీస వసతులు మృగ్యం
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్,

ఇప్పటి వరకు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో 36 మంది విద్యార్థులు వివిధ కారణాలతో చనిపోయారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. 36 మంది విద్యార్థుల మరణాలు అంటే చిన్న విషయం కాదన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలన్నారు. దాదాపు 600 మంది విద్యార్థులు ఈ ఏడు నెలల్లో ఫుడ్ ఫాయిజనింగ్ బారిన పడ్డారని.. అంతేకాకుండా పాములు, ఎలుకల కాట్లకు గురవుతున్నారన్నారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గురుకుల పాఠశాల బాలికలను హరీష్‌రావు మంగళవారం పరామర్శించారు. కొమరం భీం జిల్లా

-మిగతా 3 లో



## ఆటో డ్రైవర్లూ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి

- కాంగ్రెస్ ప్రభుత్వంతో అన్ని వర్గాల్లోనూ ఆందోళన
- ఆటో డ్రైవర్ల మహాధర్నాలో కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,

మార్పు, మార్పు అనుకుంటూ అందరి కొంపలు పుచ్చుకున్నారు... ఈ కాంగ్రెసోళ్లు అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్లు కూడా ఆత్మహత్య చేసుకునే దుస్థితి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని తీసుకొచ్చింది.

-మిగతా 3 లో

# జార్ఖండ్‌లో ఏడు గ్యారంటీలు

**-రూ.15 లక్షల బీమా, మహిళలకు రూ.2500 హామీలు**
**- ప్రకటించిన ఇండియా బ్లాక్**

**రాంచీ:** ఎన్నికలకు మరికొద్ది రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు ప్రజలను మభ్యపెట్టే పనిలో నిమగమయ్యాయి. ఈ క్రమంలో బీజేపీ తర్వాత ఇప్పుడు ఇండియా బ్లాక్ ఎన్నికల హామీలను ప్రకటించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి, జేఎంఎం అధ్యక్షుడు హేమంత్ సోరెన్‌తో సహా భారతదేశ బ్లాక్ నాయకులు తమ మ్యానిఫెస్టోను విడుదల చేశారు, ఇందులో ఏడు గ్యారంటీలను ప్రకటించారు. వీటిలో రూ. 15 లక్షల బీమా, మహిళలకు రూ.2500, పేద కుటుంబాలకు రూ.450, గ్యాస్ సిలిండర్, ఏడు కిలోల రేషన్ తదితరాలు ఉన్నాయి.

ఇండియా బ్లాక్ ఏడు గ్యారంటీలివే..

1. స్థానికత విధానం.. : 1932 నాటి ఖతియాన్



ఆధారంగా స్థానికత విధానాన్ని తీసుకువస్తాం, సర్వ ధర్మ కోడ్‌ను అమలు చేయడంతోపాటు ప్రాంతీయ భాష , సంస్కృతిని పరిరక్షించేందుకు కృషి.

2. మహిళా సమ్మాన్ : మహిళా సమ్మాన్ పథకం కింద, డిసెంబర్ 2024 నుంచి మహిళలకు రూ. 2500 గౌరవ వేతనం

3. సామాజిక న్యాయానికి హామీ: ఎస్టీ-28 శాతం, ఎస్సీ..12 శాతం, ఓబీసీ 27 శాతం, మైనారిటీల ప్రయోజనాల పరిరక్షణ, వెనుకబడిన తరగతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు.

4. ఆహార భద్రత: రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి ఏడు కిలోల రేషన్ పంపిణీ, ప్రతి పేద కుటుంబానికి రూ.450కే గ్యాస్ సిలిండర్ .

5. ఉపాధి, ఆరోగ్య భద్రత : జార?ండ్‌లోని 10 లక్షల మంది యువతీ, యువకులకు ఉద్యోగాలు, ఉపాధి. ఈ హామీ కింద రూ.15 లక్షల వరకు కుటుంబ ఆరోగ్య బీమా .

6. విద్యకు ప్రాధాన్యత: రాష్ట్రంలోని అన్ని బ్లాకుల్లో డిగ్రీ కాలేజీలు, జిల్లా కేంద్రంలో ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు, యూనివర్సిటీలు ఏర్పాటు. ఉపాధి అవకాశాల కల్పనకు పారిశ్రామిక ప్రోత్సాహక విధానాన్ని తీసుకువస్తూనే రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఒక్కొక్కటి 500 ఎకరాల్లో పారిశ్రామిక పార్కుల ఏర్పాటు.

7. రైతు సంక్షేమం: ఈ హామీలో వరి ఎంఎస్‌పీని రూ.2400 నుంచి రూ. 3200కి పెంపు. చింతపండు, మహువా, చిరోంజి, సాల్ విత్తనాలు తదితరాల మద్దతు ధర 50 శాతం పెంపు.

## ఇంటర్ పరీక్ష ఫీజుల తేదీ ప్రకటన



హైదరాబాద్,
ఇంటర్ ఎగ్జామ్ ఫీజు తేదీలు షెడ్యూల్ వచ్చింది. ఈ నెల 6వ తేదీ నుంచి 26వ తేదీ వరకు విద్యార్థులు ఫీజు చెల్లించాలి. రూ. 100 ఆలస్య రుసుంతో నవంబర్ 27 నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు చెల్లించొచ్చు. రూ. 500 ఆలస్య రుసుంతో డిసెంబర్ 5 నుంచి 11 వరకు, రూ. 1000 ఆలస్య రుసుంతో డిసెంబర్ 12 నుంచి 18 వరకు, రూ. 2 వేల ఆలస్య రుసుంతో డిసెంబర్ 19 నుంచి 27 వరకు చెల్లించే అవకాశం కల్పించారు. ఫస్టియర్ జనరల్ కోర్సులకు రూ. 520, వొకేషనల్ కోర్సులకు రూ. 750, సెకండియర్ జనరల్ ఆర్ట్స్ కోర్సులకు రూ. 520, సైన్స్, వొకేషనల్ కోర్సులకు రూ. 750గా ఫీజు నిర్ధారించారు.

## బిష్ణోయ్ ఫొటోలతు టీషర్టులు

**-ఇ-కామర్స్‌పై నెటిజన్ల ఫైర్**

న్యూఢిల్లీ,
బాలీవుడ్ స్టార్ నటుడు సల్మాన్ ఖాన్‌కు వరుస హత్య బెదిరింపులు, బాబా సిద్ధిఖీ హత్య కేసు, జైల్లో ఉంటూనే టార్గెట్లను పూర్తి చేస్తుండటం వంటి కారణాలతో బిష్ణోయ్ పేరు దేశ వ్యాప్తంగా మార్మోగిపోతోంది. ఈ నేపథ్యంలో మీషో, ఫ్లిప్‌కార్ట్, టీషాపర్ వంటి ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు గ్యాంగ్‌స్టర్ చిత్రాలతో కొన్ని టీషర్టులను విక్రయించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఆయా ప్లాట్ ఫామ్‌లు లారెన్స్ బిష్ణోయ్ చిత్రాలతో కూడిన టీషర్ట్‌లను ఆన్‌లైన్ ద్వారా విక్రయిస్తున్నాయి. ఆ టీషర్ట్స్‌పై బిష్ణోయ్‌ను 'గ్యాంగ్‌స్టర్', 'హీరో' అంటూ పేర్కొనడం ప్రధానంగా చర్చకు దారితీస్తోంది. మీషో సంస్థ ఈ టీషర్ట్స్ ధరను రూ.166 నుంచి రూ.177 తో విక్రయిస్తోంది. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకూ అన్ని సైజుల్లోనూ ఈ టీషర్ట్‌లను తమ సైట్‌లో అందుబాటులో ఉంచింది. వీటిని చూసిన అలీషాన్ జాఫ్రీ అనే జర్నలిస్టు ఆ ఫొటోలను ఎక్స్ వేదికగా పోస్టు చేయడంతో.. ఈ అంశం వెలుగులోకి వచ్చింది. దీనిపై నెటిజన్ల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సదరు ప్లాట్‌ఫామ్స్‌పై నెటిజన్లు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో మీషో దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. ఆయా ఉత్పత్తులను వెబ్‌సైట్ నుంచి తొలగించేందుకు తక్షణమే చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.

# హైదరాబాద్ నగరంలో మరో దారుణం

**-మహిళపై దారుణంగా సామూహిక అత్యాచారం**
**-మహిళ ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

హైదరాబాద్,
హైదరాబాద్ నగరంలో మరో దారుణం జరిగిం. మరో మహిళ సామూహిక అత్యాచారానికి గుయ్యింది.పనికోసం వచ్చిన ఆ మహిళ మృగాళ్ళను నమ్మి వెళ్లి అత్యాచారానికి గురయ్యింది. పొట్ట కూటి కోసం భవన పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఎప్పటిలాగే సోమవారం కూడా ఆ మహిళ పనికి వెళ్లింది. తిరిగి ఇంటికి వచ్చే సమయంలో అనుకోని ఆపద ఆమెను చుట్టుముట్టింది. ముగ్గురు వ్యక్తుల మాయ మాటలు చెప్పి పని ఉందని తమవెంట తీసుకుని వెళ్లారు. తీరా అక్కడికి తీసుకుని వెళ్లి సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. హైదరాబాద్‌లోని మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ దారుణం చోటు చేసుకుంది. ఓ కార్మికురాలిపై ముగ్గురు కామాంధులు దారుణంగా అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలు ఓ భవనంలో పని చేస్తోంది. ఉదయం పనికి వెళ్లిన మహిళ సాయంత్రం భవనంలో పని ముగించుకుని ఇంటికి బయలుదేరింది. హైటెక్ సిటీ క్రాస్ రోడ్డు వద్ద బస్సు కోసం మహిళ ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో ఎప్పటి నుంచో ఆమెపై కన్నేసిన ముగ్గురు కామాంధులు ఆటోలో ఆమె వద్దకు వచ్చారు. ఆమెకు మాయ మాటలు చెప్పి వాళ్లతో తీసుకెళ్లారు. ఆపై దారుణానికి పాల్పడ్డారు. తమ ఇంట్లో బట్టలు ఉతికే పని ఉందని మహిళకు చెప్పారు. దీంతో బట్టలు ఉతికితే డబ్బులు వస్తాయని ఆశ పడి



వారిని నమ్మి వెళ్లింది. ముగ్గురు వ్యక్తులు ఆటోలో మహిళను మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తాము ఉంటున్న రూంకు తీసుకువచ్చారు. ఆపై మహిళపై అతి దారుణంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. కామాంధుల అఘాయిత్యంతో మహిళ గట్టిగా కేకలు వేసింది. దీంతో పక్కనే ఉన్న ఓ మహిళ అక్కడకు వచ్చి జరుగుతున్న దారుణాన్ని చూసి అవాక్కయ్యింది. అయితే మహిళ రావడాన్ని చూసిన ముగ్గురు వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. ఆపై బాధితురాలు తనకు జరిగిన అన్యాయం గురించి సదరు మహిళకు చెప్పి భోరున విలపించింది. దారుణాన్ని చూసిన సదరు మహిళ మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన మధురానగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధిత మహిళను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పరారైన ముగ్గురు వ్యక్తుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## ధనికుల వద్దకు తిరుపతి లడ్డూలు..!

**-టీటీడీపై విమర్శలు**

చెన్నై,
ఖరీదైన భక్తుల చెంతకు చేర్చేందుకు కొంతమంది టీటీడీ సిబ్బంది ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. టీటీడీ ఆధ్వర్యంలో టి.నగర్ వెంకటనారాయణరోడ్డులో వెంకటేశ్వరస్వామి ఆలయం ఉన్న విషయం తెలిసిందే. తిరుమల తరహాలోనే ఇక్కడా ఆలయ ప్రాంగణంలోనే లడ్డూలను విక్రయిస్తుంటారు. అయితే గత కొంతకాలంగా వారానికి రెండుసార్లు తిరుమల నుంచి లడ్డూలు



వస్తుండడంతో భక్తులకు విరివిగా లభ్యమవుతున్నాయి. కొన్నిసార్లు అవసరానికి మించి లడ్డూలు వస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కొంతమంది ఆలయ సిబ్బంది లడ్డూలను ధనికులైన భక్తుల నివాసాలకు తీసుకెళ్లి ఇస్తున్నట్లు సమాచారం. స్వామివారి ప్రసాదాన్ని అందించి, వారి నుంచి తమకు 'కావాల్సిన'వి పొందుతున్నట్లు తెలిసింది.

ఇటీవలి కాలంలో ఈ 'ప్రసాద వితరణ' మరీ ఎక్కువైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిని అరికట్టాలని పలువురు భక్తులు కోరుతున్నారు. దీనిపై ఇప్పటికే టీటీడీ విజిలెన్స్ కు ఫిర్యాదులు అందినట్లు తెలిసింది. రెండు వారాల క్రితం ఇక్కడకు తనిఖీకి వచ్చిన విజిలెన్స్ అధికారులకు సైతం ఫిర్యాదులందాయి. దీనిపై విజిలెన్స్ అధికారులు సైతం ఆరా తీసినట్లు తెలిసింది.

## వికీపీడియాకు కేంద్రం నోటీసులు జారీ




న్యూఢిల్లీ,
ప్రముఖ వ్యక్తులు.. చారిత్రక కట్టడాలు.. ప్రముఖ ప్రదేశాలు.. ఇలా ఏ సమాచారం కావాలన్నా ముందుగా గుర్తొచ్చేది వికీపీడియా. ఈ ఎన్‌సైక్లోపీడియా మనకు చితంగా సమాచారన్ని అందిస్తోన్న విషయం తెలిసిందే. అయితే, ఈ వికీపీడియాకు కేంద్రం నోటీసులు జారీ చేసింది. ఇందులో కచ్చితత్వం లేని సమాచారం ఉంటోందన్న ఫిర్యాదుల మేరకు నోటీసులు పంపింది. వికీపీడియాలో పక్షపాతంగా సమాచారం ఉంటోందని పలువురు నుంచి ఫిర్యాదులు అందినట్లు కేంద్రం నోటీసుల్లో తెలిపింది. చిన్న సంపాదకులకు, సంస్థలకు కూడా కంటెంట్‌పై ఎడిటోరియల్ నియంత్రణ ఉంటుందని.. వికీపీడియాకు ఆ వ్యవస్థ ఎందుకు లేదని ప్రశ్నించింది. వికీపీడియాను మధ్యవర్తిగా కాకుండా.. పబ్లిషనర్‌గా ఎందుకు పరిగణించకూడదని ప్రశ్నించింది. కొంతమంది వ్యక్తులతో కూడిన బృందానికి మాత్రమే ఈ పేజీల్లోని సమాచారంపై నియంత్రణ ఉందనే అభిప్రాయం ప్రజల్లో ఉందని పేర్కొంది. కాగా, ఇటీవలే వికీపీడియా న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. ప్రముఖ న్యూస్ ఏజెన్సీ ఏఎన్ఐ కూడా వికీపీడియాపై కోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు దావా వేసింది. ఈ విషయంలో ఢిల్లీ హైకోర్టు వికీపీడియాపై ఆగ్రహం కూడా వ్యక్తం చేసింది.

## ఆరు గ్యారెంటీలపై సమాధానం చెప్పండి: బండి



రాజన్న సిరిసిల్ల,
రాహుల్ గాంధీకి ఆరు గ్యారంటీలపై సమాధానం చెప్పే దమ్ముందా అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి కులగణన సంప్రదింపుల సమావేశానికి రాహుల్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రంగిలో మీడియాతో మాట్లాడారు. ఏం సాధించాని మహారాష్ట్ర ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ యాడ్స్ ఇస్తుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత అల్లుడి కోసమే మూసీ పునరుజ్జీవం చేపడుతున్నారని విమర్శించారు. రూ.15 వేల కోట్లు ఖర్చయ్యే ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు. శంషాబాద్‌లో ఆంజనేయస్వామి ఆలయంపై దాడి అమానుషమన్నారు. తక్షణమే దుండుగలను అరెస్ట్ చేయాలన్నారు.

## రాహుల్ స్వాగతంలో అంబనీతో ఉన్న ఫ్లెక్సీలు

**-కావాలనే చేశారని మండిపడుతున్న అనుచరులు**




హైదరాబాద్,
కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రాష్ట్రంలో పర్యటించనున్న సందర్భంగా ఆయనకు స్వాగంతం పలుకుతూ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వాటిలో ప్రముఖ పారిశ్రామిక వేత్త అదానీతో కలిసి రేవంత్ రెడ్డి దిగిన ఫ్లెక్సీలు కూడా ఉన్నాయి. అయితే కొందరు వీటిని కావాలనే ఏర్పాటుచేసినట్లు అర్థంఅవుతోంది. దీనిపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అదానీ కంపెనీతో ఒప్పందం చేసుకోవడం, పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించడం జరిగింది. అయితే రామన్నపేటలో అంబానీకి చెందిన అంబూజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని స్థానికులు మండిపడుతున్నారు. ఇది అంబానీ- రేవంత్ బంధానికి నిదర్శణమని చెబుతున్నారు. ఈ క్రమంలో కొందరుకావాలనే ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు అర్థం అవుతోంది.

## బేస్‌బాల్‌ఆడుతూ విద్యార్థి మృత్యువాత

నిర్మల్,
బేస్ బాల్ ఆడుతూ ఓ విద్యార్థి మృత్యు ఒడిలోకి చేరాడు. ఈ విషాదకర సంఘటన మంగళవారం ఉదయం నిర్మల్ జిల్లాలో చోటు చేసుకుంది. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎంజేపీ పాఠశాలలో తొమ్మిదవ తరగతి విద్యార్థి ఫయాజ్ హుస్సేన్ ఉదయం బేస్ బాల్ ఆడుతూ అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన ఉపాధ్యాయులు వెంటనే ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు విద్యార్థి మృతి చెందినట్లు ధృవీకరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తెలంగాణ కులగణన దేశానికే ఆదర్శంగా

(మొదటి తరువాయి)

ప్రాతినిధ్యం దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కులగణన గురించి ప్రస్తావించగానే దేశాన్ని విభజించేస్తున్నామని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను తిప్పి కొట్టారు. తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శంగా నిలవబోతున్నదని రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రంలో కులగణనకు సంబంధించి పౌరహక్కులు, మేధావులతో నిర్వహించిన సభలో రాహుల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశసంపద సమానంగా పంచాలంటే..దేశం మొత్తం కులగణన సర్వే చాలా కీలకం అన్నారు. కులగణన సర్వే ఎందుకు కీలకమో వివరించారు. దేశంలో కుల వివక్ష కొనసాగుతుందని.. కులం విషయంలో ఓ విజన్ తో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని మతాలపై మన విజన్ తో వెళ్లడం తప్పనిసరి అన్నారు. దేశాన్ని విభజించే కుట్ర చేస్తున్నానని ప్రధాని మోదీ అంటున్నారు.. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడం అవుతుందా అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. కుల గణన సర్వే ద్వారా కులాల లెక్క తెల్చవచ్చు.. దేశవ్యాప్తంగా కులగణనపై పార్లమెంట్ చర్చపెట్టింది తానేనని రాహుల్ గాంధీ అన్నారు. భారతదేశంలో కులవ్యవస్థ చాల బలంగా ఉందని అన్నారు. ఇది కాదనలేని వాస్తవమని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ అనేది కనిపించదని చెప్పారు. కులగణన ద్వారా ఏళ్లుగా నష్టపోతున్న వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. కుల వ్యవస్థ అన్ని రంగాల్లో ఉందని.. రాజకీయ, న్యాయ వ్యవస్థలోనూ అది బలంగా పాతుకుపోయిందని చెప్పుకొచ్చారు. కుల వ్యవస్థ అనేది కొంత మంది ఆత్మ విశ్వాసం దెబ్బతీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల యువత సైతం ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని రాహుల్ గాంధీ చెప్పారు. తెలంగాణలో జరిగే కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలనేది అధికారులు నిర్ణయించకూడదని, సామాన్యులే నిర్ణయించాలని చెప్పారు. కులవివక్ష, కులవ్యవస్థ ఉన్నప్పుడు అసమానతలు కూడా ఎక్కువగా ఉంటాయన్నారు. దేశంలో కుల వ్యవస్థ, కుల వివక్ష ఉందని అంగీకరిద్దాం. నేను దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానని ఆరోపణలు చేస్తున్నారు. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడమా? కులగణన ద్వారా దళితులు, ఓబీసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుంది. కులగణన తర్వాత ఎవరి దగ్గర ఎంత ఆర్థిక వనరులున్నాయో తెలుసుకుందాం. కులగణన చేస్తామని పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పాను. రిజర్వేషన్ల పరిమితిని తీసేస్తాం అని రాహుల్ గాంధీ అన్నారు. బుధవారం నుంచి కులగణన ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలలకు సర్కార్ ఒంటిపూట బడులను ప్రకటించింది. దేశవ్యాప్తగా ఇప్పటికీ అన్ని రంగాల్లో కుల వివక్ష ఉందన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి కులగణన అవసరం అన్నారు. ఏ వ్యవస్థలో ఎంత మంది ఓబీసీలు ఉన్నారో తెలియాల్సిఉందన్నారు. కులగణనతో అభివృద్ధి , రాజకీయ స్థితిగతులు మారుతాయని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. తాను దేశవ్యాప్తంగా పర్యటించినప్పుడు దాదాపుగా అన్ని రాష్ట్రాల్లో కుల వివక్ష ఉందని తాను గుర్తించానని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ కనిపించదన్నారు. కుల వివక్ష కారణంగా ఇతర కులాల వారు అవకాశాలు కోల్పోతున్నారని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే యాభై శాతం రిజర్వేషన్లను ఎత్తి వేస్తామని కులగణన ద్వారా సమానంగా అందరికీ అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. ఈ విషయంలో తాను అందరికీ అవకాశం కల్పిస్తానన్నారు. దేశంలోని అన్ని వ్యవస్థల్లో కుల వివక్ష ఉందన్నారు. రాజకీయ న్యాయవ్యవస్థల్లో ఉందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశంలోని పారిశ్రామికవేత్తల్లో ఎస్సీ, ఎస్టీ, గిరిజన కమ్యూనిటీలకు ప్రాతినిధ్యం తక్కువగా ఉందని ప్రతిభ ఉన్నప్పటికీ వారికి పాలనా వ్యవస్థలో భాగస్వాములయ్యే అవకాశం రావడం లేదన్నారు. అందువల్లే తాము కులగణన చేపట్టామని చెబుతున్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే కు సర్వం సిద్ధం

(మొదటి తరువాయి)

నమోదు చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే వృత్తి లేదా ఉద్యోగ వివరాలను సేకరిస్తారు. ఇందులో భాగంగా ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయమెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో గణకులు వివరాలను సేకరించేలా ప్రశ్నావళిని రూపొందించారు. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా.. అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నలు రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రజలు తీసుకున్న రుణాలపై ప్రత్యేకంగా మూడు ప్రశ్నలు అడుగుతారు. గత ఐదేళ్లలో ఏమైనా అప్పులు తీసుకున్నారా.. ఎందుకు తీసుకున్నారు.. ఎక్కడి నుంచి రుణం పొందారు.. అనే ప్రశ్నలను ప్రతి కుటుంబాన్ని అడగాలని నిర్ణయించారు. బ్యాంకులు, స్వయంసహాయక సంఘాల నుంచే కాకుండా వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకున్నారా అనే వివరాలను కూడా చెప్పాలి. కుటుంబ సభ్యులందరి స్థిర, చరాస్తుల వివరాలన్నీ చెప్పాలి. చరాస్తుల వివరాలను వేర్వేరుగా నమోదు చేస్తారు. వీటిలో బైకు, స్కూటర్, సొంత అవసరాలకు వాడే కారు, కిరాయికి తిప్పుతున్న కారు వంటివి ఉన్నాయా? వాషింగ్ మిషన్, ఫ్రిజ్, ఏసీ, టీవీ, స్మార్ట్‌ఫోన్ ఇలా మొత్తం 18 రకాల చరాస్తుల వివరాలన్నీ చెప్పాలి. ఒక కుటుంబంలోని సభ్యులందరికీ కలిపి ఇవన్నీ ఎన్ని ఉన్నాయి.. వాటి విలువ ఎంత అనేది తెలపాలి. మీ ఇల్లు ఎన్ని గజాల్లో.. ఏ ప్రాంతంలో ఉంది? ఇంటిలో ఉన్న మొత్తం గదులెన్ని.. బాత్‌రూం, మరుగుదొడ్డి ఉన్నాయా ఇలాంటి వివరాలన్నీ చెప్పాలి. మీకు ఎంత భూమి, ఎన్ని ఎకరాల్లో ఉంది.. అది పట్టా భూమా? లేదా ప్రభుత్వం ఇచ్చిన ఎసైన్డ్ లేదా పట్టాలేని అటవీ భూమా.. వంటి వివరాలు కూడా సేకరిస్తారు. గత ఐదేళ్లలో ఏమైనా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందారా? ఆ పథకాల పేర్లు ఏమిటి? వంటి వివరాలు సేకరిస్తారు. కుటుంబంలో ఎవరైనా ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఎన్నికైతే రిజర్వేషన్‌లోనా, ఎన్ని పర్యాయాలు అనేది చెప్పాలి. రాష్ట్రపతి, ప్రధాని తప్ప మిగతా ఏ హోదాలో ప్రజాప్రతినిధిగా పనిచేసినా వివరాలు చెప్పాలి. వార్డు సభ్యుడి నుంచి కేంద్రమంత్రి, గవర్నర్, సీఎం దాకా ఏ పదవి పొందినా సరే నమోదు చేయించాలి.సర్వే సమయంలో గణకులు కుటుంబాల నుంచి స్పష్టమైన సమాచారాన్ని తీసుకోవాలి. ప్రతి ఇంట్లో నివసించే కుటుంబసభ్యుల సంఖ్య తీసుకోవాలి. సర్వే ఫారంలో ఇంటి నంబరు, యజమాని పేరు వంటి వివరాలు నమోదు చేయాలి. సర్వే పూర్తయిన ఇంటిగోడపై స్టిక్కర్ అతికించాలి. సర్వే చేసిన తర్వాత ఫారాల్లో నమోదు చేసిన వివరాలను కంప్యూటర్లో నిక్షిప్తం చేయాలి. ఈ ప్రక్రియ చాలా కీలకం. డేటాఎంట్రీ సమర్థంగా నిర్వహిస్తేనే విశ్లేషణ కచ్చితత్వం సాధిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రణాళికశాఖ జిల్లా, మండలాల్లో అవసరమైన డేటాఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి, వారికి శిక్షణ పూర్తిచేసింది. ప్రతిరోజూ గణకులు తీసుకువచ్చిన వివరాల్ని నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ఆపరేటర్లు నమోదు చేస్తున్న వివరాలను సూపర్‌వైజర్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు.

## సరస్వతీ ప్లాంట్ భూములకు రక్షణ

(మొదటి తరువాయి)

అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ హయాంలో ఈ సరస్వతి పవర్ ప్రాజెక్ట్ తీసుకు వచ్చారని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో 400 ఎకరాల అటవీ భూములుంటే.. వాటిని రెవెన్యూ భూములుగా మార్చేసి లాక్కున్నారని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా మండిపడ్డారు. 2009లో ఈ భూములను 30 ఏళ్లకు లీజుకు తీసుకుని.. మళ్లీ వాటిని 50 ఏళ్లకు పెంచారని చెప్పారు. తాము పరిశ్రమ ఏర్పాటు చేసి.. అందులో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి.. ఈ భూములు విక్రయించేలా నాటి పెద్దలు నమ్మబలికారన్నారు. ఇష్టం లేకున్నా.. ఈ భూములు అమ్మాల్సిన పరిస్థితి తీసుకు వచ్చారని వివరించారు. అందుకోసం ప్రజలు, రైతులపై తీవ్ర ఒత్తిడి తీసుకు వచ్చారన్నారు. క్రమంలో పెట్రోల్ బాంబులు వేసి వారిని భయపెట్టారని గుర్తు చేశారు. ఇక ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావును వేధించి వేధించి చంపేశారన్నారు. ఫర్నిచర్‌పై కోడెలను వేధించిన వ్యక్తి.. ఎ÷-లాంట్ పేరుతో భూములు లాక్కున్నారంటూ వైఎస్ జగన్‌పై పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ఎస్సీ కుటుంబాలకు చెందిన 24 ఎకరాల భూమిని భయపెట్టి మరీ తీసుకున్నారని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు.

## కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో 36 మంది మృతి

(మొదటి తరువాయి)

వాంకిడి మండల గిరిజన బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో ఫుడ్‌పాయిజన్‌తో 60 మంది బాలికలు అస్వస్థతకు గురవగా.. వారిలో ముగ్గురు విద్యార్థినిల పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. చికిత్స పొందుతున్న విద్యార్థినిల్లో ఒకరు వెంటీలేటర్‌పై చావుబతుకుల మధ్య కొట్టమిట్టాడుతున్నారని అన్నారు. ధైర్యంగా ఉండాలని విద్యార్థినిల తల్లిదండ్రులకు చెప్పానన్నారు. గత పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో తల్లిదండ్రుల నమ్మకాన్ని పోగొట్టే విధంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో పరిస్థితులు దిగజారిపోయాయని మండిపడ్డారు. గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలన కల్పనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కరెంట్ షాక్‌లు కూడా కామన్ అయిపోయాయన్నారు. ఇటీవలనే మెదక్ హవేలీ ఘన్ పూర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో పిల్లలకు కరెంట్ షాక్ తగిలి హాస్పిటల్‌లో చేరాల్సి వచ్చిందన్నారు.

## ఆటో డ్రైవర్లూ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి

(మొదటి తరువాయి)

దాదాపు ఆరున్నర లక్షల మంది ఆటోడ్రైవర్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరా పార్క్ వద్ద ఆటో డ్రైవర్ల మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎన్నడూ అనుకొలే దన్నారు. గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో అభివృద్ధి ఫలాలు అనుభవించామని రోజుకు దాదాపు రూ. 2 వేలు సంపాదించే పరిస్థితి ఉండేదని ఆటో డ్రైవర్లు చెప్పారు. ఇప్పుడు రూ. 200 నుంచి రూ. 300 కూడా సంపాదించలేని పరిస్థితి వచ్చిందని ఆటోడ్రైవర్లు ఆవేదన చెందుతున్నారు. గతేడాది రాహుల్ గాంధీ వచ్చి ఆటో ఎక్కి ఆటో డ్రైవర్ల సమస్యలు తీరుస్తానని రంగుల కల చూపించారు. నెలకు వెయ్యి రూపాయలు ఇస్తామన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. మనం మంచి కార్యక్రమాలకు వ్యతిరేకం కాదు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నారు. వాటిని ఇవ్వాలని కోరుతున్నాం. కానీ గత 11 నెలల్లో వీళ్లు చెప్పిన దానికి చేసిన దానికి ఎంత తేడా ఉందో?ఏం మార్పు వచ్చిందో ఒక్కసారి ఆలోచించాలని ఆటో అన్నలను కోరుతున్నాని కేటీఆర్ పేర్కొన్నారు. రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ఈ ప్రభుత్వం వచ్చాక ప్రారంభ మయ్యాయి.ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎప్పుడూ అనుకొలేదన్నారు. శాసన సభలో ఆత్మహత్యలు చేసుకున్న వారి పేర్లతో సహా మేము చెప్పాం. వాళ్ల కుటుంబాలను కూడా ఆదుకోలేదు. ఉచిత బస్సు ప్రయాణానికి మేము వ్యతిరేకం కాదు. కానీ మీరు ఆటో డ్రైవర్లకు ఇస్తా అన్న నెలకు వెయ్యితో పాటు రూ. 5 వేలు నెలకు ఇవ్వాలని కోరుతున్నా. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును వచ్చే శాసనసభ సమావేశాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాలి. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను ఆటో డ్రైవర్లు కావాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఈ డిమాండ్‌ను నేరవేర్చాలి. మా ప్రభుత్వం తెచ్చిన ఇన్సూరెన్స్‌ను తీసివేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. అది సరికాదు. కేంద్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇబ్బంది పెట్టేలా చట్టం చేసింది. అది కూడా రద్దు చేయాలి. గతంలో కాంగ్రెస్ పార్టీ మీకు చాలా హామీలు ఇచ్చి?మీ నోట్లో మట్టి కొట్టింది. రాహుల్ గాంధీ చెప్పిన తియ్యని, కమ్మని మాటలు గుర్తు చేసుకోవాల్సిన అవసరముంది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు ఇక్కడకు ఎక్కువ మంది రాకుండా పోలీసులు ప్రయత్నం చేశారు. దయచేసి పోలీసులు అలా చేయవద్దు. ఎందుకంటే మిమ్మల్ని మీతోనే కొట్టించే పరిస్థితి తీసుకువచ్చారు.

## రాహుల్ మాట ప్రకారం కులగణన

(మొదటి తరువాయి)

'గరీబ్ హఠావో' అనే నినాదంతో చరిత్రలో నిలిచారని సీఎం గుర్తుచేశారు. ఇప్పుడు రాహుల్ సామాజిక న్యాయం పేరుతో ఇచ్చిన పిలుపుతో ముందుకు కదులుతున్నామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో కులగణన చారిత్రకం కాబోతోందని, రాహుల్ గాంధీ నేతలకు మాట ఇస్తే అది శాసనమని రేవంత్ చెప్పారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో కులగణనపై ముందుకెళ్తున్నామని, కులగణన చేసి తెలంగాణ దేశంలో ఆదర్శంగా రాష్ట్రంగా నిలవబోతోందని సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో చెప్పారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి కుల గణన సర్వే ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్నారు. పౌరసమాజం నుంచి సూచనలు తీసుకోవడానికి రాహుల్ గాంధీ ఇక్కడకు రావడం గొప్ప విషయమని, ఈ నిర్ణయం తీసుకోవాలంటే గుండె ధైర్యం కావాలన్నారు. సామాజిక బాధ్యత, సమాన అవకాశాలు ఇవ్వాలన్న ఆలోచనతో రాహుల్ గాంధీ ఇక్కడకు వచ్చారని, మాటలు కాదు చేతలతో చూపాలన్నది రాహుల్ గాంధీ ఆలోచన అని ఆయన వ్యాఖ్యానించారు. విద్య, వైద్యం, ఉద్యోగం, సామాజిక న్యాయం ప్రజలకు అందించాలని రాహుల్ గాంధీ అడుగు ముందుకు వేశారని, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చడమే మన కర్తవ్యమన్నారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలో 31,383 మంది మెయిన్స్ కు ఎంపికయ్యారని, ఇందులో ఓసీలు-3076 (9.8శాతం), ఈడబ్ల్యూఎస్- 2774 (8.8శాతం), ఓబీసీలు-17,921(57.11శాతం), ఎస్సీలు-4828 (15.3శాతం), ఎస్టీలు-2783 (8.8శాతం) అని ఆయన తెలిపారు. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు.

## ఏకపక్షంగా ఆస్తుల స్వాధీనం కుదరదు

(మొదటి తరువాయి)

కేసుల్లో మాత్రం మినహాయింపు ఉంటుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రైవేటు వ్యక్తుల ఆస్తులను సమాజ వనరుగా పరిగణించొచ్చా అన్న కీలక కేసుపై కొద్దినెలల క్రితం ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఏ ప్రైవేటు ఆస్తి సమాజ వనరు కాదు.. అన్ని ప్రైవేటు ఆస్తులూ సమాజ వనరులే.. ఈ రెండు పరస్పర భిన్నమైన విధానాలు. వీటిపై ప్రస్తుత ప్రైవేటీకరణ, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమకాలీన వ్యాఖ్యానం చేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. 1950లో భారతదేశాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు వ్యాఖ్యానం చేయకూడదు. అప్పుడు జాతీయాకరణ జరుగుతోంది. ఇప్పుడు పెట్టుబడుల ఉపసంహరణ జరుగుతోంది. ప్రైవేటు పెట్టుబడులు ఉన్నాయి. ఇది పరివర్తన. కాబట్టి న్యాయస్థానం వ్యాఖ్యానం కొత్తగా ఉండాలి. ప్రస్తుత భారత్‌కు అనుగుణంగా ఉండాలి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని ధర్మాసనం పేర్కొంది. తాజాగా ఈ వ్యాఖ్యలను పునరుద్ఘాటిస్తూ దీనిపై తీర్పు వెలువరించింది. అలాగే కోల్‌కతాలో పార్కు నిర్మాణం కోసమంటూ స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఓ వ్యక్తి ఆస్తిని స్వాధీనం చేసుకున్న కేసులోనూ సుప్రీం తీర్పునిస్తూ.. చట్టప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ నష్టపరిహారం చెల్లించినా సరైన పద్ధతులు మాత్రం పాటించలేదు. వ్యక్తుల ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించినప్పటికీ రాజ్యాంగం తగిన రక్షణ కల్పించింది. నిర్బంధ స్వాధీనాలు, హడావుడి నిర్ణయాలు, న్యాయబద్ధంగాలేని పరిహారాల కారణంగా పౌరులు నష్టపోవడానికి చట్టం అనుమతించబోదని ధర్మాసనం తెలిపింది. ఆస్తి స్వాధీనం విషయాన్ని ముందుగా తెలియజేయడం, తగినంత సమయం ఇవ్వడం, అభ్యంతరాలు స్వీకరించడం, వాటిని పరిష్కరించడం, పునరావాసం కల్పించడం, ప్రజాప్రయోజనం కోసమేనని వివరించడం వంటివన్నీ ప్రభుత్వాలు చేయాల్సి ఉంటుందని పేర్కొంది.

## వరంగల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

(మొదటి తరువాయి)

ండ్డి వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ నగర అభివృద్ధి కోసం కీలక ప్రకటన చేశారు. విజన్-2025 పేరుతో మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రణాళికలో భాగంగా, వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పనులు యుద్ధ ప్రాతిపదికన త్వరలో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఇటీవల వరంగల్ పర్యటనలో ఉన్న మంత్రి, నగర అభివృద్ధిపై చాలా కీలక నిర్ణయాలు తీసుకుంటామని ప్రకటించారు. వరంగల్‌ను తెలంగాణ రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలని మా లక్ష్యం. మన నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటాం, అని మంత్రి చెప్పారు. మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం, నగర అభివృద్ధికి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభమవుతాయని, మొదటి ప్రాధాన్యతగా విమానాశ్రయ నిర్మాణానికి శ్రీకారం చుడతామని ప్రకటించారు. ఈ ప్రకటనతో వరంగల్ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. వరంగల్ ప్రజలకు మంత్రి కొండా సురేఖ తీపి కబురు అందించారు. వరంగల్ ప్రజల చిరకాలవాంఛ అయిన మామునూరు ఎయిర్ పోర్టు కల సాకారం కానుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రయాణికుల సర్వీసులతో పాటు కార్గో సర్వీసులు అందించే దిశగా ఎయిర్ పోర్ట్ ను అభివృద్ధి చేసే దిశగా సీఎంతో చర్చిస్తానన్నారు మంత్రి సురేఖ. అత్యుత్తమ నగరంగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని మంత్రి పునరుద్ఘా టించారు. జిడబ్ల్యుఎంసి మాస్టర్ ఎ÷-లాన్ అమలుకు ప్రత్యేక అధికారి నియమించాలని ఎంఎయుడి ముఖ్య కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు.

## 25నుంచి పార్లమెంట్ సమావేశాలు

(మొదటి తరువాయి)

వెల్లడించారు. ఈ సెషన్‌లో భాగంగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. సంవిధాన్ సదన్ (పార్లమెంట్ పాత భవనం) సెంట్రల్ హాల్ ఇందుకు వేదికకానుంది. ప్రస్తుతం మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలపై అన్ని పార్టీలు దృష్టి సారించాయి. నవంబర్ 23న ఫలితాలు వెల్లడికానున్నాయి. ఆ తర్వాతే ఈ సెషన్ ప్రారంభంకానుంది. ఈ సమావేశాల్లోనే కేంద్రం వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టనుందని తెలుస్తోంది. గత సెషన్‌లోనే కేంద్రం ఈ బిల్లును తీసుకువచ్చింది. అయితే విపక్షాలు దీనిపై తీవ్ర నిరసన వ్యక్తంచేయడంతో కేంద్రం ఒక్క అడుగు వెనక్కివేసి..దానిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపింది.

## సంపాదకీయం

# కుదిపేస్తున్న ధరల దాడి..ద్రవ్యోల్బణం !

దేశంలో ద్రవ్యోల్బణ పరిస్థితులను నివారించడంలో పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదు. రూపాయి మారకం విలువ నానాటికి దిగజారుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం 84 రూపాయలు దాటింది. ధరలు స్వారీ చేస్తున్నాయి. ప్రధానంగగా బియ్యం,ఉప్పు,పప్పుల ధరలు విపరీతంగా పెరుగుతున్నా అజమాయిషీ చేయడంలేదు. ధరలను కంట్రోల్ చేయడం తమ పని కాదన్న రీతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ధరలను అదుపు చేసే యంత్రాంగం లేకుండా పోయింది. పాలకులకు ఇది పని కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మరీ ముఖ్యంగా మోడీ పాలనలో గత పదేళ్లుగా అన్నిరకాల వస్తువుల ధరలు, మందుల ధరలు దాడి చేస్తున్నా పట్టించుకోవడం లేదు. జిఎస్టీ గురించి సమీక్షించకుండా నిరంకుశం గా వ్యవహరిస్తున్నారు. దీనికితోడు నిత్యావసర ధరలతో పాటు, నిత్యం వాడే మందుల ధరలు కూడా ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ఇవన్నీ వాటంతట అవే పెరుగుతున్నాయని అనుకోవడానికి లేదు. అయినా నియంత్రించే వ్యవస్థ లేకుండా పోయింది. వ్యాపారులపై అజమాయిషీ లేకపోవడంతో ధరలతో దాడి చేస్తున్నారు. పేదవాడు మరింత పేద వాడుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారు. పేదరిక నిర్మూలన గురించి మాట్లాడుతున్న మోడీ సర్కార్ ఈ పరిస్థితులను సమీక్షించడం లేదు. ఎక్కడ పేదరికం పోయిందో చెప్పడం లేదు. పేదరికం పోతే పేదలకు ఉచిత బియ్యం పంపిణీ ఎందుకు చేస్తున్నారో చెప్పడం లేదు. వ్యవసాయోత్పత్తులను పెంచి, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం ద్వారా దేశంలోని పేదలకు అన్నం పెట్టాలన్న ప్రణాళికలకు అడుగులు పడడం లేదు. సహజంగానే వ్యవసాయిక దేశమైన భారత్‌లో ఉన్న నేలలు అన్ని పంటలకు అనువుగా ఉన్నాయి. సహజవనరులు కూడా ఉన్నాయి. పరిమితంగా ఉన్న వనరులను సమర్ధవంతంగా ఉపయోగించడం వంటి విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాటించట్లేదు. పథకాల పేరుతో పంచడం తప్ప, ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించడం లేదు. నీటి వనరులను సద్వినయోగం చేసే దిశగా సాగడం లేదు. వ్యవసాయోత్పత్తులు పెరుగుతున్నా వాటిని ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. అలాగే వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించి..వేదేశీ మారక ద్రవ్యం సంపాదించేలా ప్రణాళికలు లేకుండా పోయాయి. వ్యవసాయ అభివృద్ధి, పరిశ్రమల అభివృద్ధి కుంటుపడటమే ధరలు నానాటికీ పెరగడానికి కారణంగా చూడాలి. ఇబ్బడిముబ్బడిగా ఉచిత పథకాలు, డబ్బుల పందేరంతో ప్రజలను సోమరులుగా తయారు చేస్తున్నారు. అన్నింటికీ ప్రభుత్వాలపై ఆధారపడేలా చేస్తున్నారు. పేదరికానికి మూలం ప్రభుత్వ విధానాలే అన్నది గుర్తించడం లేదు. ప్రజలను దేశ ఉత్పత్తిలో భాగస్వాములుగా చేయడం అన్నది పక్కన పెట్టేశారు. ప్రజలను చైతన్యవంతులుగా, విజ్ఞానవంతులుగా, ఆలోచనా పరులుగా, అవగాహనాపరులుగా చేస్తే తమకు ముప్పు అన్న ఆలోచనలో రాజకీయ పార్టీల నేతలు, పాలకులు ఉన్నారు. భారతదేశంలో ఆర్థిక, సామాజిక, రంగాల అభివృద్ధి జరుగుతుందని అనుకుంటున్నా అది ఎంతన్నది ...మన ఆర్థికాభివృద్ధిని లెక్కలేసుకుంటే కొంతేనని తేలుతుంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ నానాటికీ దిగజారి చివరకు ఎటుదారితీస్తుందోఅన్న భయం కలుగుతోంది. దారిద్య్ర సూచికలో భారతదేశం 107వ స్థానానికి పడిపోయింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దేశ స్థితిని దారిద్య్రం వైపు, దివాళాకోరుతనం వైపు చూడడానికి ఒక అవకాశం కలిగింది. ఈ విధంగా భారతదేశం దిగజారిపోవడానికి కారణం పాలకవర్గం తీసుకుంటున్న తిరోగమన చర్యలే అని చెప్పక తప్పదు. కార్పొరేట్ శక్తులు, బ్యాంకులకు డబ్బులు ఎగవేసిన వాళ్ళు, అవినీతి అధికారులు, దోపిడీని కొనసాగిస్తున్న రాజకీయ నాయకులే అత్యధికం. భారతదేశం ఎందుకు ఆర్థికంగా సంక్షోభంలో వుందని పరిశీలిస్తే పాలకుల తిరోగమన విధానాలు కారణంగా చెప్పుకోవాలి. వ్యవసాయ పశుగుణాభివృద్ధి ద్వారా భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే అవకాశాలను ఎవరు కూడా పట్టించు కోవడం లేదు. గ్రామీణ అర్థిక వ్యవస్థకు ఊతంగా ఉండే వ్యవసాయ రంగాన్ని,పాడి పరిశ్రమను శాస్త్రీయంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వాలు కృషి చేయడం లేదు. రైతులను, రైతు కూలీలను నిరంతరం సంక్షోభంలో ముంచుతున్నారు. దేశంలో వ్యవసాయ భూమి విస్తరించట్లేదు. పేద ప్రజలకు భూములు ఇవ్వడంలేదు. పాలకవర్గాలు వీటన్నింటినీ విస్మరించడం వల్లే ఈ రోజున పేదరికం పెరిగిపోతోంది. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసే వివిధ ప్రణాళికలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయి. వ్యవసాయ రంగంలో అధిక ఉత్పత్తి సాధించడం, ఆహార వస్తువుల ధరలస్థిరీకరణ సాధించడం,పేద ప్రజలకు ఆహార భద్రత కలిగించడం, వ్యవసాయదారులు, వినియోగదారుల ప్రయోజనాల మధ్య సమతూకం సాధించడం వంటివి ముందుకు సాగడం లేదు. ముఖ్యంగా సంస్కరణలు వృద్ధిరేటును పెంచినప్పటికి నిరుద్యోగ నిర్మూలనకు పెద్దగా తోడ్పడలేదు. ముఖ్యంగా సంఘటిత రంగంలో ఉపాధి తగ్గిపోతున్నది. రెగ్యులర్ ఎంప్లాయిస్ తగ్గుతూ క్యాజువల్ లేబర్ పెరుగుతున్నారు. క్యాజువల్ లేబర్‌ను, ప్రభుత్వ ఉద్యోగులను రెగ్యులర్ ఉద్యోగులుగా మార్చకపోవడం వలన వారు అభద్రతలో వున్నారు.సమగ్రాభివృద్ధి చెందాలి అంటే పారిశ్రామిక అభివృద్ధి ద్వారానే సాధ్యమని గుర్తించి ముందుకు సాగాలి. వ్యవసాయఅభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. విప్లవాత్మక చర్యలకు పూను కోవాలి. అలాగే పాడి రంగాన్ని, కోళ్ల పరిశ్రమల అభివృద్ధి తదితర రంగాలను ప్రోత్సహించాల్సి ఉంది. దేశంలో ఉత్పత్తి రంగాల్లో మాంద్యం పెరిగింది.పారిశ్రామికాభివృద్ధి పూర్తిగా పడకేసింది. పెట్టుబడులు లేవు, పరిశ్రమలు లేవు, ఉపాధి కల్పన లేదు. మరోవైపు పెద్దఎత్తున ఉద్యోగాలు పోయాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలను భర్తీ చేసిన పాపాన పోలేదు. విద్యాధికులైన యువతకు సంపాదనా మార్గాలను పూర్తిగా మూసేశారు. మరీ ముఖ్యంగా బడుగు, బలహీనవర్గాల ఆర్థికస్థితిని చావుదెబ్బ తీశారు. వాళ్ల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగితే తప్ప మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకోలేం.

# కాబోయే విజేతకు విజయ హారతి!.

అమెరికా అధ్యక్ష పదవీ ఎన్నిక జీవిత సదృశమైనది. ఆ మహా ప్రజాస్వామిక సమర తీరుతెన్నులు తరచు మారిపోతుంటాయి. అంతిమ విజయం ఎవరిదనే విషయమై మనం ఊహలు చేస్తాం. నిర్దిష్ట అంచనాలకు వచ్చేందుకు ఆరాటపడతాం. అయితే తడబడతాం. మన పిచ్చా పాటీలో ప్రత్యామ్నాయ సంవాదాల వైపు మొగ్గ చూపుతాం. రాజకీయ పండితులు తెలివైన కథనాలు నివేదిస్తారు, అయితే పోరు పూర్తయిన తరువాతనే సుమా! అయితే ఇందుకు వారు విజేత ఎవరో నిర్ణయమవక ముందే క్రియాశీలంగా ప్రతిస్పందించవలసి ఉంటుంది. ఎవరు గెలుస్తారు లేదా గెలవరు అనే విషయమై నిరాకరించదగిన, ఆంగీకార యోగ్యమైన అభిప్రాయాలను సేకరించవలసి ఉంటుంది. ఆఖరుకు'నేను ముందే చెప్పలేదా?' అంటూ తమ సర్వజ్ఞతను సగర్వంగా ప్రదర్శిస్తారు!ఎన్నిక ఫలితాలు వెలువడిన తరువాత ఎవరు గెలిచారు అనే విషయం ఆధారంగా పాత్రికేయులు తాము ముందే తయారు చేసుకున్న కథనాలలో విజేత కనుగుణమైనదానిని ఎంపిక చేసుకుంటారు. డోనాల్డ్ ట్రంప్ గెలిచినట్లయితే అమెరికాకు అధికారికంగా, అనధికారికంగా వలస వచ్చిన, వస్తున్న వారు, ముఖ్యంగా మెక్సికన్ల పట్ల కఠిన వైఖరితో కూడిన విధానాన్ని అనుసరించాలన్న వాదన కారణంగా ఆయన విజయం సాధించారని తప్పక వక్కాణిస్తారు. ట్రంప్ ఓడిపోయారనుకోండి. అందుకు అధిక సంఖ్యాక వర్గం – శ్వేత జాతీయులు – వారే కారకులు అవుతారు. మిన్నెసోటా, మోంటానా లాంటి రాష్ట్రాల ఓటర్లు వలసల వ్యతిరేక వైఖరిని పట్టించుకోకపోవడమే కారణమవుతుంది. ఇంతకూ ఆ రాష్ట్రాల వారు చూసిన, చూస్తున్న మెక్సికన్లు వెండితెరపై కనిపించేవారు మాత్రమే. మరి వారు హాలీవుడ్ నటుడు క్లింట్ ఈస్ట్‌వుడ్‌కు సరిపోలరు కదా కమలా హారిస్ గెలవడం జరిగితే అందుకు ప్రధాన కారకులు నల్ల జాతివారే (ఆఫ్రికన్ అమెరికన్లు). అందునా ఒప్రాహ్ విన్ ఫ్రే, మిషెల్ ఒబామా లాంటి ప్రముఖ ఆఫ్రికన్ అమెరికన్ ప్రముఖులు ఆమె పక్షం వహించడమే కమలాహారిస్‌కు కలిసివచ్చింది. అయితే నల్ల జాతీయుల మద్దతులో మరో కోణాన్ని కూడా మనం చూడవలసి ఉంది. నల్ల జాతి పురుష ఓటర్లు ప్రభావశీలమైన వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసంతో వ్యవహరిస్తూ, ఎటువంటి సవాళ్లనైనా సదా సమర్థంగా ఎదుర్కోగల ధీర ఒక అగ్రగామిగా ఉండడాన్ని ఇష్టపడరు. సరే, కమలా హారిస్ కూడా ఒక నల్ల జాతీయురాలే అనివారు భావించరు. మరి డోనాల్డ్ ట్రంప్ తన ప్రత్యర్థి గురించి నిరంతరం ఘోషిస్తోంది ఇదే కదా! ఎన్నికల ప్రచారంలో ప్రధానాంశంగా ఉన్న గర్భస్రావం విషయాన్ని చూద్దాం. ప్రతిష్ఠాత్మక అధ్యక్ష పదవికి తమ అభ్యర్థిగా కమలా హారిస్‌ను ఎంచుకున్న డెమొక్రాట్లలో అత్యధికులు గర్భ స్రావాన్ని చట్టబద్ధం చేయాలని వాదిస్తున్నారు. అయితే దీనివల్ల




మహిళలకు, తగినంత మంది పురుషులకు మాత్రమే ప్రయోజనముంటుంది. కమలాహారిస్ గెలిచినపక్షంలో అందుకు కారణం అమెరికన్లలో కనీసం సగం మంది మహిళలు కావడమే. పిల్లలను కనే వయస్సుదాటిన వారు సైతం గర్భస్రావాన్ని చట్టబద్ధం చేయాలని పట్టుబడుతున్నారు. వీరంతా 1970ల నాటి రో వెర్సెస్ వేడ్ కేసులో గర్భస్రావం అనుకూల తీర్పుకు పోరాడినవారే. ఆ తీర్పు విషయంలో డోనాల్డ్ ట్రంప్ వైఖరి సానుకూలంగా లేదు కమలా హారిస్ గెలిచిన పక్షంలో కచ్చితంగా ఒక కారణం అందుకు ప్రధానంగా దోహదం చేస్తుంది: ఆమె తన భావాలు, అభిప్రాయాలను, అనుసరించబోయే విధానాలను ప్రశాంతంగా, ఎటువంటి తడబాటు లేకుండా స్పష్టంగా విశదంగా చెప్పడమే, సందేహం లేదు. అయితే ఓడిపోయిన పక్షంలో ఆమె వివరణలు, విధానాలు, నినాదాలు ఏవీ హాంబర్గర్, హాట్ డాగ్ స్టాండ్ (అమెరికాలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లు, స్నాక్స్ క్యాంటీన్‌లు)ల లోనివారిని ఎటువంటి ఉద్వేగాలకు లోనుచేయదు. ఆ రాజకీయ పరిణామాన్ని పట్టించుకోవడంపై వారు శ్రద్ధ చూపరు. విజితురాలుపై వారిలో ఎటువంటి సానుభూతి జనించదు. మహిళా ఓటర్లలో అత్యధికులు తన పక్షానే ఉన్నారని కమలా హారిస్ భావిస్తున్నారేమో కానీ శక్తిమంతుడైన డోనాల్డ్ జాన్ ట్రంప్ తమ సమక్షంలో నిలబడినప్పుడు వారిలో ఎంత మంది ఆయను అనురాగ దృక్కులతో చూస్తారో ఆమెకు తెలుసా? డోనాల్డ్ ట్రంప్ ఓడిపోయిన పక్షంలో కారణమేమవుతుంది? ఆయన తన రాజకీయ ప్రత్యర్థులను తరచు తీవ్రంగా విమర్శిస్తుండడం, వలసవచ్చినవారిని దూషించడమేబీ అంతే కాదు, తీవ్ర శిక్షలకు అర్హమైన మహాపరాధాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఎన్నో కేసులు ఉండడం కూడా. అంతేనా? ఎన్నికల ప్రచారానికి ఓటర్లు సమకూర్చిన నిధుల నుంచి ఒక సెక్స్ వర్కర్‌కు, తన ప్రతిష్ఠను కాపాడుకునే నిమిత్తం చెల్లింపులు జరిపారన్న తీవ్ర అప్రతిష్ఠను మూటగట్టుకోవడమూ ఆయన ఓటమికి దారితీసిందని చెప్పడం అనివార్యమవుతుంది. ట్రంప్ గెలిచారే అనుకోండి అప్పుడు ఆయన ఒక శక్తిశాలి పురుషపుంగవుడు కావడమేనని తప్పక చెప్పుతారు. మహిళల కంటే పురుషులనే ఎక్కువగా ఆకట్టుకునే వ్యక్తిత్వ వైనాలు ఆయనలో బాగా ఉన్నాయని ఘోషిస్తారు డోనాల్డ్ ట్రంప్ మళ్లీ శ్వేత సౌధం (అమెరికా అధ్యక్షుని అధికార నివాసం) ఆసామీ అయితే అందుకు తోడ్పడిన కారణం ఆయన అధ్యక్ష పదవీ కాలం (2017%–%21)లో ద్రవ్యోల్బణం తక్కువగా ఉండడమే. అలాగే నిరుద్యోగిత స్వల్ప స్థాయిలో ఉండడమే. అయితే ట్రంప్ పదవీకాలం ఆఖరులో ద్రవ్యోల్బణమూ పెరిగింది, నిరుద్యోగిత సైతం పెచ్చరిల్లింది. అయినా అందుకు ట్రంప్‌ను మీరు తప్పుపట్టలేరు. ఎందుకని? కోవిడ్ విలయాన్ని గుర్తు చేసుకోండి. ట్రంప్ హయాంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉన్నట్టు కన్పించడానికి కారణమేమిటో ఆయనకు తక్షణ పూర్వం అధ్యక్షుడుగా ఉన్న బరాక్ ఒబామా ఇలా చెప్పారు: 'జార్జి బుష్ చిందరవందర చేసిన ఆర్థిక వ్యవస్థను తాను బాగు చేసి దాన్ని మళ్లీ శీఘ్ర పురోగతి బాటలోకి తీసుకువెళ్లడమే'. కనుక దేశ ఆర్థిక వ్యవస్థను మళ్లీ శక్తిమంతం చేసిన ఘనత నిస్సందేహంగా డెమొక్రాట్లదేనని ఒబామా ఘంటాపథంగా అన్నారు. దిగుమతులపై అత్యధిక స్థాయిలో సుంకాలు విధించడానికి తాను వెనుకాడనని ట్రంప్ ఇప్పుడు గట్టిగా చెప్పుతున్నారు. అమెరికన్ల ఉద్యోగాలను కాపాడేందుకు ఈ చర్య తప్పనిసరి అని ఆయన వాదిస్తున్నారు. ట్రంప్ ప్రతిపాదిత సుంకాలు ఎవరూ ఎప్పుడూ కలలో కూడా కనీవినీ ఎరుగని స్థాయిలో హెచ్చుగా ఉన్నాయి. ట్రంప్ సరళంగా తన విధానాన్ని ప్రతిపాదిస్తున్నారు. ఆర్థిక వ్యవస్థను పీడిస్తున్న సమస్యలు అన్నిటినీ మటుమాయం చేసే అఖండ పరిష్కారమది. కమలా హారిస్ సైతం ఆర్థిక వ్యవస్థను మళ్లీ చక్కదిద్దేందుకు తన ప్రణాళికలను వివరిస్తున్నారు. ఆమె ఎన్నో అంకెలు ఏకరువు పెడుతున్నారు. నోబెల్ ఆర్థిక పురస్కార గ్రహీతలు (అమెరికాలో వీరి సంఖ్య తక్కువేమీ కాదు సుమా!) ఆమె ఆలోచనలు, ప్రతిపాదనలను ప్రశంసిస్తున్నారు. అయితే అసాధారణ మేధావంతుల, హాస్యదాయక రేఖా చిత్రకథలు చదివి ఆనందించేవారి ప్రపంచాలు పూర్తిగా భిన్నమైనవి. అవి పరస్పరం చాలా సుదూరమైనవి మరి డోనాల్డ్ ట్రంప్‌ను కమలా హారిస్ ఓడించిన పక్షంలో ఆమె ప్రతిపాదించిన ప్రణాళికాబద్ధ ఆర్థిక విధానానికి ఆ ప్రతిష్ఠ దక్కుతుంది. ఆమె ఎటువంటి శాఖా చంక్రమణం చేయకుండా ఆ ఓటర్లకు నివేదించిన విధానమది. మరి డోనాల్డ్ ట్రంప్ ఫిలడెల్ఫియా టౌన్ హాల్‌లో తన విధానాలను వివరించిన తీరు పూర్తిగా భిన్నమైనది.

# మెస్ చార్జీల పెంపు ఓ సామాజిక విప్లవం

సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచడం ఒక సాధారణ అంశం కాదు. విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచాలన్న డిమాండ్ పెద్దగా లేకున్నా రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అంత పటిష్ఠంగా లేకున్నా కూడా అధికారుల సిఫారసులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎలాంటి చర్చ లేకుండా దాదాపు 40 శాతానికి పైగా పెంపుదల చేశారు. సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో చదువుకుంటున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ముఖ్యమంత్రి లోతుగా ఆలోచించి తీసుకున్న నిర్ణయం ఇది. దీన్ని ఒక సాధారణ అంశంగా పరిగణించలేము. ఆయా వర్గాల విద్యార్థుల భవిష్యత్ కోసం తీసుకున్న ఒక ముందు చూపు నిర్ణయం. సామాజిక విప్లవం దిశగా ఒక ముందడుగు.7 లక్షల మంది పేద దళిత, గిరిజన, ఆదివాసీ బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఈ నిర్ణయం ఒక అద్భుతమైన వరం. సమాజంలో అనేక రకాల వస్తువుల ధరలు అడ్డగోలుగా పెరిగాయి కానీ విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయించే ఇలాంటి అంశంలో మాత్రం గత సర్కారు దయచూపలేదు. విద్యా రంగానికి చేసే వ్యయం ఒక ఖర్చులాగా కాకుండా భావి తరాల నిర్మాణానికి పెట్టే పెట్టుబడిగా సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచించడం గొప్ప పరిణామం. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచన మరోవైపు ఉప ముఖ్యమంత్రి ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అమలు చేస్తున్న తీరు రాష్ట్ర బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుంది. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా పరుగులు తీయిస్తున్నారు. తెలంగాణ జోడెడ్ల మాదిరిగా అభివృద్ధిని సంక్షేమాన్ని సమానంగా పరుగులు పెట్టిస్తున్నారు. ఏడేళ్లుగా డైట్ చార్జీలు 16 ఏళ్లుగా కాస్మోటిక్ చార్జీలు పెంచలేదు అంటే గత



ప్రభుత్వానికి పేద విద్యార్థుల పట్ల ఎంత చిన్న చూపు ఉందో అర్థం చేసుకోవచ్చుముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటినుంచి విద్యారంగం పట్ల ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులు చేసి వాటికి కనీస సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేశారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ఎంతో కాలంగా పెండింగ్ ఉన్న పదోన్నతులను వెంటనే చేపట్టారు. అలాగే బదిలీలు చేపట్టి వేలాది ఉపాధ్యాయులకు వారు కోరుకున్న ప్రాంతాలకు బదిలీ చేసి అనుకూల నిర్ణయాలు తీసుకున్నారు. 11063 ఉపాధ్యాయ పోస్టులు డీఎస్సీ ద్వారా భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలను పటిష్ఠం చేసి విద్య పట్ల తనకున్న సానుకూలతను చేతల్లో చూపారు. అలాగే నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కళాశాల ఏర్పాటుకై ఒక పకడ్బందీ ప్రణాళిక తయారు చేసి ఇటీవల 26 నియోజకవర్గాలలో శంకుస్థాపన కార్యక్రమాలను కూడా చేపట్టారు. ఐటీఐలను ఒక్కతాటిపైకి తెచ్చి ఉద్యోగ ఉపాధి రంగాలలో మెరుగైన అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి భవిష్యత్ కోసం ఒక మంచి ప్రణాళికతో ముందుకు పోతున్నారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి అనేక చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా విద్య పట్ల ఆయన లోతైన చర్యలు చేపట్టారు. చిన్నతనం నుంచి చదువు పట్ల ఆసక్తి ఉంటే విద్యార్థులు వ్యసనాల జోలికి పోరు అని అలాగే విద్య తర్వాత క్రీడలు చాలా ముఖ్యమని రేవంత్‌రెడ్డి భావించారు. అందుకోసమే క్రీడలకు పెద్దఎత్తున సౌకర్యాలు కల్పిస్తున్నారు. యువత మంచి దారిలో నడవడం, ఆరోగ్యంతో ఉండడానికి క్రీడలను అద్భుతమైన అవకాశంగా సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి గొప్ప అవకాశంగా చూడాలి. బలహీన వర్గాలు చదువులో బలవంతులు కావడానికి గొప్ప జీవితానికి ఒక మంచి పునాది కావడానికి ఇదో మంచి అడుగుగా భావించాలి. ఈ అంశంపై రాజకీయాలకు అతీతంగా అందరూ సంపూర్ణంగా సహకారం అందించాలి.

# 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు.. 1,363 పోస్ట్లలకు 5 లక్షలకుపైగా పోటీ..!!




పజా స్వేచ్ఛ

ప్రొఫెషనల్ కోర్సులు మొదలు సంప్రదాయ డిగ్రీ అభ్యర్థుల వరకు.. ఈ పరీక్షలో విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పరిస్థితి! ఈ నెల 17, 18 తేదీల్లో గ్రూప్ 3 పరీక్షలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో.. పరీక్షకు పది రోజుల ముందు ప్రిపరేషన్ ప్లాన్, పరీక్ష రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక కథనం.. టీజీపీఎస్సీ గ్రూప్-3 పోస్ట్లలకు పోటీ ఎక్కువగానే ఉంది. మొత్తం 1,363 పోస్ట్లలకు 5.36 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. అభ్యర్థులు ఈ పోటీని చూసి ఆందోళన చెందకుండా ఆత్మవిశ్వాసంతో ప్రిపరేషన్ సాగించాలి. ఇప్పటి వరకు సాగించిన ప్రిపరేషన్ శైలికి భిన్నంగా.. ఇకపై వేగంగా పలుమార్లు రివిజన్ చేయడంపై దృష్టిపెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. గ్రూప్-3 పరీక్షలు నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. అంటే 12 రోజుల సమయం మాత్రమే అందుబాటులో ఉంది. ఈ సమయంలో పూర్తిగా రివిజన్‌కే ప్రాధాన్యం ఇవ్వాలి. ఇప్పటి వరకు తాము అధ్యయనం చేసిన అంశాలనే పదే పదే చదవాలి. అందుకోసం ఆయా పేపర్ల వారీగా నిర్దిష్టంగా సమయ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. ప్రస్తుతం కొత్త పుస్తకాలు, కొత్త టాపిక్స్ జోలికి వెళ్లకుండా.. ఇంతకాలం చదివిన పుస్తకాలనే చదవడం మేలు. సాధ్యమైనన్ని ఎక్కువసార్లు పునశ్చరణ చేయడంపై దృష్టిపెట్టాలి. మూడు పేపర్లలో జరిగే గ్రూప్ 3 పరీక్షలో.. ఉమ్మడి అంశాలను గుర్తించాలి. వాటిని ఒకే సమయంలో చదివేలా ప్రణాళిక రూపొందించుకోవాలి. తద్వారా ఎంతో విలువైన సమయం ఆదా అవుతుంది. ముఖ్యంగా ఆయా సబ్జెక్ట్‌లలోని ఉమ్మడి అంశాలను అనుసంధానం చేసుకుంటూ చదవాలి. జనరల్ స్టడీస్, కరెంట్ అఫైర్స్, ఇంటర్నేషనల్ రిలేషన్స్, భారత రాజ్యాంగం విధానం, పరిపాలన, ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్.. ఇలా అనేక అంశాలను అనుసంధానం చేసుకుంటూ చదివే వీలుంది.ప్రతి రోజు సగటున 8 నుంచి 10 గంటలు ప్రిపరేషన్‌కు కేటాయించేలా టైమ్ టేబుల్ రూపొందించుకోవాలి అభ్యర్థులు ఆయా అంశాలను చదివేటప్పుడు

బేసిక్స్(నిర్వచనం,సిద్ధాంతం,ఫార్ములా)మొదలు.. తాజా పరిణామాల వరకూ సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలి. ప్రధానంగా కరెంట్ అఫైర్స్‌తో అనుసంధానం చేసుకుంటూ చదవాలి. కొత్త స్కీమ్స్, కొత్త గణాంకాలు విడుదలైతే వాటిని అప్‌డేట్ చేసుకోవాలి. ఉదాహరణకు నూతన నియామకాలు, ఎన్‌సీఆర్‌బీ తాజా నివేదిక వంటివి. ప్రస్తుత సమయంలో తెలంగాణ ప్రాంతానికి సంబంధించి తెలంగాణ ఉద్యమ దశలు, తెలంగాణ ఆవిర్భావ దశ, మలి ఉద్యమంలో ముఖ్యమైన ఘట్టాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా తెలంగాణ చరిత్రలో.. తెలంగాణ సామాజిక ముఖ చిత్రాన్ని తెలియజేసే అన్ని అంశాలను చదవాలి. సాహిత్యం, కళలు, కవులు, సంస్థానాలు, భౌగోళిక స్వరూపం, వనరులు, ప్రభుత్వ పథకాలు, తెలంగాణ ఏర్పాటు తర్వాత అమలు చేస్తున్న కొత్త పథకాలు, నూతన ప్రభుత్వం తెచ్చిన స్కీమ్స్, లబ్ధిదారులు.. ఇలా అన్ని అంశాలపై దృష్టి పెట్టాలి. అభ్యర్థులు ప్రిపరేషన్ ప్రారంభం నుంచే ఆయా సబ్జెక్ట్‌లలోని ముఖ్యమైన అంశాలతో సొంత



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

నోట్స్ రాసుకుంటారు. ప్రస్తుత సమయంలో ఈ నోట్స్‌ను తమ ప్రిపరేషన్‌కు ఉపయోగించుకోవాలి. ఆయా విభాగాలకు సంబంధించి ముఖ్యమైన అంశాలు, పాయింట్లతో రాసుకున్న నోట్సును చదువుతూ ముందుకు సాగాలి. అన్ని సబ్జెక్టుల్లోనూ అలాగే చేయాలి. ఇలా చదువుతూ అన్ని అంశాలపై అవగాహన ఏర్పరచుకోవాలి. మతాలు, సామాజిక వర్గాలు, గిరిజన సమస్యలు, ప్రాంతీయ సమస్యలు వంటి స్థానిక అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా ఒక అంశాన్ని చదివేటప్పుడు అన్ని కోణాల్లో అధ్యయనం చేయాలి. ఉదాహరణకు సామాజిక వర్గాలనే పరిగణనలోకి తీసుకుంటే.. ఆ వర్గాల నిర్వచనానికే పరిమితం కాకుండా.. వాటి ఆవిర్భావ చరిత్ర, విస్తరణ, తాజా పరిస్థితులు.. ఇలా అన్నింటినీ చదవాలి. అప్పుడే ఒక అంశంపై సంపూర్ణ అవగాహన ఏర్పడుతుంది. పరీక్షలో ప్రభుత్వ విధానాలపై కనీసం 15 నుంచి 20 ప్రశ్నలు అడిగే అవకాశం ఉంటుంది. రాష్ట్ర స్థాయిలో సామాజిక సమస్యలు, వాటిపై ప్రభుత్వాలు చేసిన విధానాలపై దృష్టి పెట్టాలి. ఇందుకోసం అధికారిక డాక్యుమెంట్లను పరిశీలించాలి. ఇందులో మహిళా సాధికారత వంటివి ముఖ్యమైనువి. మహిళల సాధికారత కోసం జాతీయ స్థాయిలో పలు పథకాలు తెచ్చారు. ఎస్సీలు, మైనారిటీలు, వెనుకబడిన తరగతులు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, గిరిజనుల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తున్నారు. వీటికి సంబంధించిన ముఖ్యాంశాలను మననం చేసుకోవాలి. ప్రస్తుతం సమయంలో గ్రూప్-3 అభ్యర్థులు ప్రాక్టీస్ టెస్ట్‌లు, మోడల్ టెస్ట్‌లకు హాజరవడం మేలు చేస్తుంది. దీనివల్ల ఆయా సబ్జెక్ట్‌లలో తమకు ఇప్పటి వరకు లభించిన పరిజ్ఞాన స్థాయిపై అవగాహన వస్తుంది. ఇంకా చదవాల్సిన అంశాలపై స్పష్టత లభిస్తుంది. అదే విధంగా తాము చేస్తున్న పొరపాట్లను విశ్లేషించుకుని వాటిని సరిదిద్దుకునే వీలుంటుంది

ఎన్ని సంవత్సరాలు కష్ట పడినా.. ఎన్ని పుస్తకాలు అధ్యయనం చేసినా.. పరీక్ష రోజున చూపే ప్రతిభే విజయాన్ని నిర్దేశిస్తుందని గుర్తించాలి. అభ్యర్థులు పరీక్ష హాల్లో ప్రత్యేక వ్యూహాలను అనుసరించాలి. ప్రశ్న పత్రాన్ని పూర్తిగా చదివేందుకు కొంత సమయం కేటాయించాలి. కనీసం పది నిమిషాలపాటు ప్రశ్న పత్రం పరిశీలించాలి. ఫలితంగా ప్రశ్న పత్రం క్లిష్టత స్థాయిపై ప్రాథమిక అవగాహన ఏర్పడుతుంది. ఆ తర్వాత సులభంగా భావించిన ప్రశ్నలకు ముందుగా సమాధానం ఇవ్వాలి. అనంతరంఓ మోస్తరు క్లిష్టత ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి. చివరగా అత్యంత క్లిష్టంగా భావించిన ప్రశ్నలపై దృష్టి పెట్టాలి. దీనికి భిన్నంగా ముందు తమకు అవగాహన లేని ప్రశ్నలకు సమాధానాలిచ్చేందుకు ఉపక్రమిస్తే.. సమయం వృధా కావడమే కాకుండా.. సమాధానాలు స్ఫురించక ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉంది. పర్యవసానంగా తమకు తెలిసిన ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతుందని గుర్తించాలి. జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్రీయ ముఖ్య పరిణామాలు, సంఘటనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అంతర్జాతీయ పరిణామాలకు సంబంధించి భారతదేశ ప్రమేయం, అదే విధంగా భారత్‌పై ప్రభావం చూపే అవకాశం ఉన్న అంశాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి.

? చరిత్రలో ముఖ్యమైన యుద్ధాలు, ఆయా రాజ వంశాల పాలన, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులు, కళలు, వాస్తు, నిర్మాణాలపైనా అవగాహన ఏర్పరచుకోవాలి. దీంతోపాటు భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలోని ముఖ్య ఉద్యమాల గురించి తెలుసుకోవాలి. పాలిటీకి సంబంధించి రాజ్యాంగం, రాజ్యాంగ ప్రవేశిక, ముఖ్యమైన ఆర్టికల్స్, రాజ్యంగ సవరణలను అధ్యయనం చేయాలి. ఎకానమీ కోసం బేసిక్ ఎకనామిక్స్‌తో పాటు ఇటీవల కాలంలో ఆర్థిక విధానాలు, అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాలు, పథకాల లక్ష్యం వంటి అంశాలను అధ్యయనం చేయాలి.

సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించి బేసిక్ సైన్స్ అంశాలతోపాటు నిజ జీవితంలో సైన్స్ అండ్ టెక్నాలజీ పాత్ర, ఇటీవల కాలంలో ఈ రంగంలో తాజా పరిణామాలు, వాటి వల్ల ప్రయోజనాలు వంటి అంశాలపై పట్టు సాధించాలి. జాగ్రఫీ విషయంలో భౌగోళికంగా ప్రాధాన్యం సంతరించుకున్న ప్రాంతాలు, ఖనిజ వనరులు, సహజ వనరులు, నదీ తీర ప్రాంతాలు, అడవులు-రకాలు, పంటలు-అవి ఎక్కువగా పండే ప్రాంతాలు తదితర అంశాలపై పట్టు సాధించాలి. జనరల్ ఎబిలిటీలో రాణించేందుకు దత్తాంశాల విశ్లేషణ, టేబుల్స్, గ్రాఫ్స్‌ను పరిశీలించి.. వాటిలోని ముఖ్యాంశాలను గుర్తించే విధంగా అధ్యయనం చేయాలి హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ పేరిట ఉన్న పేపర్-2 కోసం ప్రత్యేకంగా చదవాలి. ముఖ్యంగా తెలంగాణ హిస్టరీ కోసం తెలంగాణ సంస్కృతి, కవులు,కళలు,మధ్యయుగ చరిత్ర,కాకతీయులు, శాతవాహనులు,కుతుబ్ షాహీలు,అసఫ్ జాహీల పాలన తదితర అంశాలను క్షుణ్ణంగా చదవాలి. పాలిటీ విభాగానికి సంబంధించి భారత రాజ్యాంగం ప్రధాన చట్టాలపై పట్టు సాధించాలి. ముఖ్యమైన ఆర్టికల్స్, సవరణల గురించి పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలి. అదే విధంగా ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలి. వీటితోపాటు రాజ్యాంగ పరమైన సంస్థలు, వాటి విధుల గురించి తెలుసుకోవాలి.

-ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్ పేరిట ఉండే పేపర్-3 కోసం దేశ, రాష్ట్ర ఆర్థిక విధానాలపై అవగాహన పెంచుకోవాలి. జాతీయ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి కోర్ ఎకానమీ అంశాలు మొదలు తాజా ఆర్థిక విధానాల వరకు.. ముఖ్యాంశాలను మననం చేసుకోవాలి. తెలంగాణ ఆర్థిక విధానాలపై పట్టు సాధించాలి. రాష్ట్రంలో ఆయా వర్గాల కోసం అమలు చేస్తున్న నూతన పథకాలపై అవగాహన ఏర్పరచుకోవాలి. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ గణాంకాలు, ఆర్థిక సర్వే గణాంకాలపై పట్టు సాధించాలి.

## పెండింగ్ డిఏలు పెండింగ్ బిల్లులు పిఆర్సిని వెంటనే ప్రకటించాలి

-తపస్ జిల్లా అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి



వనపర్తి నవంబర్ 05 (పజా స్వేచ్ఛ

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను ఏరియర్స్ తో సహా వెంటనే చెల్లించాలనివారన్నారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని పిఆర్సిని వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి కేశవులు కృష్ణ అరవింద్ రెడ్డి రాఘవేంద్ర చారి భాస్కర్ ఈశ్వర్ రవికుమార్ శివకుమార్ మరియు తపస్ జిల్లా బాధ్యులు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## నేటి నుండి ఎన్యుమరేటర్ బ్లాక్ ల వారీగా కుటుంబాల జాబితా రూపొందించాలి

-అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం.



వనపర్తి నవంబర్ 5 పజా స్వేచ్ఛ

నవంబర్ 6 నుండి ఎన్యుమరెటర్ బ్లాక్ వారీగా కుటుంబాల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.సాయంత్రం వరకు ప్రతి ఎన్యుమరేటర్ కు ఉత్తర్వు కాపీ అందాలని, ఇంకా ఎవరైనా శిక్షణ పొందని ఎన్యుమరెటర్లు ఉంటే తక్షణమే శిక్షణ ఇవ్వాలని జిల్లా ప్రణాళిక అధికారిని ఆదేశించారు. నవంబర్ 9 నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం కానున్నందున నవంబర్ 6 నుండి 8 వ తేది లోపు బ్లాక్ లలో కుటుంబాల జాబితా సిద్ధం చేసి ప్రతి ఇంటి పై సమాచార స్టిక్కర్ ను అతికించాలని సూచించారు.ప్రతి ఎన్యుమరేటర్ కు వారు సర్వే చేయాల్సిన ఎన్యుమరేటర్ బ్లాక్ పరిధిని చూపించాల్సిన బాధ్యత గ్రామీణ ప్రాంతంలో అయితే పంచాయతీ సెక్రెటరీ, మున్సిపాలిటీలలో అయితే వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, జవాన్ లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. సర్వేకు అవసరమైన మెటీరియల్ వెంటనే అందరూ ఎన్యుమరెటర్లకు అందజేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, సిపిఓ భూపాల్ రెడ్డి, ఏవో కలెక్టరేట్ భాను ప్రకాష్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, తహసిల్దార్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



యాచారం నవంబర్ 05 పజా స్వేచ్ఛ

యాచారం మండల కేంద్రంలో హైదరాబాద్ నాగార్జున సాగర్ హైవేపై డి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద కారు ఆటో ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులైన నంది వనపర్తి గ్రామస్తులను మాల్ లోని పీపుల్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని కాంగ్రెస్ నాయకులు యాచారం మండల మాజీ ఎంపీపీ శ్రీ రాచర్ల వెంకటేశ్వర్లు , మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి గ, ఇతర స్థానిక నాయకులతో కలసి పరామర్శించారు..వారి ఆరోగ్య స్థితిగతులను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ల కు సూచించారు.

## రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి గారి గారి అదేశాల మేరకు...

పజా స్వేచ్ఛ

కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో భాగంగా శ్రీమతి సోనియా గాంధీ గారు, శ్రీ రాహుల్ గాంధీ గారు ఇచ్చిన కులగనణ హామీని నిలబెట్టుకునే కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి విచ్చేస్తున్న మన ప్రియతమ నేత శ్రీ రాహుల్ గాంధీ గారికి స్వాగతం పలికెందుకు తేదీ 05-11-2024 న మంగళవారం నాడు రంగారెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి శ్రీ రాహుల్ గాంధీ గారికి స్వాగతం పలికేందుకు జిల్లాలోని శాసనసభ్యులు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్చార్జిలు, మేయర్లు, జిల్లాలోని ముఖ్య ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, NSUI నాయకులు,యూత్



కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, SC సెల్, ST సెల్, BC సెల్, మైనారిటీ సెల్, ముఖ్య కార్యకర్తలు బేగంపేట్ ఎయిర్పోర్ట్ వద్దకు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

మధ్యాహ్నం 02:30 గంటలకు రాగలరని మనవి.. మీ చల్లా నరసింహారెడ్డి

# ఘనంగా కార్తీక మాసం వేడుకలు





స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ క్రోధి నామ సంవత్సరం కార్తీక మాసం శుద్ధ తదియ సౌమవారం జేష్ట నక్షత్ర యుక్త సుమూర్తమున శ్రీ గౌడ కుల వేల్పు శ్రీ శివ కంట వీరప్రసాది అయినా శ్రీ శివ నామా గోత్ర కులజుడు శ్రీ కంఠమహేశ్వర స్వామి వారికి శ్రీ కౌండిన్య గోత్రత శ్రీ కౌండిన్య మహర్షి సుపుత్రిక యఘు శ్రీ సురమాంబ దేవి కి పోల్కంపల్లి గ్రామం గౌడ కులం వారు నిర్మించిన దేవాలయంలో చతుర్ధ కళ్యాణ మహోత్సవం దేవాలయం వద్ద మంగళ తోరణార్పణం గౌడ భక్తుల స్వామి మాలధారణం గౌడ కులస్తుల ప్రతి ఇంటిలోనుండి జల బిందెలు బోనాలు ఆలయం వద్ద గణపతి పూజ పుణ్యాహవాచనము స్వామివారి కళ్యాణం హెూమములు విగ్రహ ప్రతిష్ట భక్త సురమాంబ దేవి నాటకం గ్రామ దేవతల పూజలు భక్తులు బంధువులతో ఒడిబియాలు పోయించుట పూజలు మేకుమసాతాదుల పూజ కుంబాఅరపనం బలిపదానం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పలు ఊర్లో నుండి వచ్చిన గ్రామ ప్రజలు ఇతర బంధువులు కాలనీవాసులు పెద్ద



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

మనుషులు పిల్లలు పెద్దలు మహిళా మణులు మాల ధరించిన స్వాములు పోల్కంపల్లి గౌడ కులం వారు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు స్వామివారి తీర్థ ప్రసాదాలు అన్నప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయినారు పండితులు కౌండిన్య శ్రీ బాసంపెల్లి యాదగిరి గౌడ్ పూజారి బృందం జగదీష్ పూజారి సంయేయ పూజారి దీనికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ మెజిస్ట్రేట్ తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రజా ప్రతినిధి గారు తరిగొప్పుల అమరేందర్ ప్రజా ప్రతి టిపిసిసి లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ ఆర్టిఐ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ గారు రవిరాజు బ్రదర్స్ చైర్మన్ యాదయ్య వైస్ చైర్మన్ ధనుంజయ్ గౌడ్ మారగోని వెంకటమ్మ రవి గౌడ్ గుండ్ల మంగమ్మ అంజయ్య గౌడ్ బాలయ్య యాదయ్య బాలేష్ అశోక్ శివ పల్లవి సంజన సాయి శ్రీ వెంకటేష్ మంగమ్మ కొండల్ లింగమయ్య బాలాజ్ గూడెం మునుగ నూరి యాదయ్య సుధాకర్ శ్రీను రఘు రాజేష్ పలసం లావణ్య శ్రీనివాస్ రాచకొండ రంగయ్య రమణ చారి చీపురి శ్రీనివాస్ రాగిఫనిపారిజాత కృష్ణమాచారి

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కంటాలను ప్రారంభించాలి..



**-సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో..**

**పజా స్వేచ్ఛ చేర్యాల(కమలాయపల్లే) నవంబర్ 5:** గత 15 రోజుల క్రితం నుండి వరి కోతలు ప్రారంభమై ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించగా అధికార కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి పోటీపడి మండలంలోని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గత పది, పదిహేను రోజుల క్రితమే ప్రారంభించారని కానీ మండలంలో ఇప్పటివరకు ఏ ఒక్క రైతు ధాన్యాన్ని కొనుగోలు చేయలేదని వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రారంభించి తూకాలు వేసి రైస్ మిల్లర్లకు ధాన్యాన్ని వెంటనే తరలించే ఏర్పాట్లు వేగవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున కమలాయపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొంగరి వెంకట మావో సందర్శించిన సందర్భంగా మాట్లాడుతూ గత 15 రోజుల నుండి వరి కోతలు పూర్తి చేసుకుని రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తెచ్చి ఆరబోసుకుని ఎదురు చూస్తున్నప్పటికీ కొనుగోల్లు చేపట్టకుండా, కాంటాలు ప్రారంభించకుండా కాలయాపన చేస్తుండడంతో రైతులు ఎదురుచూస్తూ వేసారి ప్రైవేటు వ్యాపారస్తులకు తమ ధాన్యాన్ని అమ్ముకుంటు రైతులు నష్టపోతున్నారని ఎండనక వాననక ఆరుగాలం కష్టపడి ధాన్యాం కొనుగోలు కేంద్రాలకు తెచ్చినప్పటికీ ఐకెపి అధికారులు, కోపరేటివ్ అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని దీంతో రైతులు ఆవేదన చెందుతున్నారని వెంటనే అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోల్లు ప్రారంభించి కాంటాలు పెట్టే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లర్లకు రైతుల ధాన్యాన్ని చేర్చే విధంగా అధికారులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి రైతుల పట్ల చొరవ తీసుకోవాలని లేని పక్షంలో రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాన్ని నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్, బట్టు నరసయ్య, శనిగరం తిరుపతి, కాళీ మల్లేశం, బైటి ఎల్లయ్య, కొలుపుల ఐలయ్య, ఖాళీ ఐలేని, ఎంటే శ్రీనివాస్, మల్లం బిక్షపతి, కర్రే రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే అంజన్న ఔదార్యం..

**- పురాతన దేవాలయం.... ఆధునికరణకు అంజన్న భారీ ఆర్థిక సహాయం**

**- జానంపేట శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ఆధునీకరణకు రూ.9 లక్షల ఆర్థిక విరాళం**

**- ఈ నెల 18 నుంచి విగ్రహా ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమాలు**

**- విగ్రహా ప్రతిష్ట మహెూత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 05 (పజా స్వేచ్ఛ** జానంపేట వాసుల ఆరాధ్య దైవం, అతి పురాతన దేవాలయం శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణానికి స్థానిక మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. గత కొన్ని రోజుల క్రితం ప్రారంభమై నేడు తొలి దేశపు చేరుకున్నాయి. మరో 15 రోజుల్లో దేవాలయ ప్రాంగణంలో మూలవిరాట్ విగ్రహంతో పాటు దేవతామూర్తుల విగ్రహా ప్రతిష్టాపన మహెూత్సవానికి దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పునుకున్నారు. ఇందులో భాగంగానే సోమవారం దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యుల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే యాదవ్ విగ్రహా ప్రతిష్ట మహెూత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. పురాతన దేవాలయం, మహిమ కలిగిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణంలో నా వంతుగా నాకు అవకాశం కల్పించినందుకు సంతోషంగా ఉందని, స్వామి వారి కృప జానంపేట వాసుల తో పాటు ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు. దేవాలయ నిర్మాణానికి అడిగిన వెంటనే అంజయ్య యాదవ్ గారు తన వంతుగా రూ. 9 లక్షల రూపాయలతో దేవాలయ ఆధునీకరణకు కావాల్సిన వనరులు అందజేయడం అభినందనీయమని, ఆయన పనితీరు ఆదర్శనీయమని దేవాలయ కమిటీ సభ్యులు కొనియాడారు. విగ్రహాల ప్రతిష్ట మహెూత్సవానికి కచ్చితంగా హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొనాలని అంజయ్య యాదవ్ ను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. నవంబర్ 18న గణపతి పూజతో ప్రారంభమై 19 న నవగ్రహ హెూమాలు, వాస్తు హెూమాలు, 20న దేవాలయ ప్రాంగణంలో స్వాములవార్ల విగ్ర ప్రతిష్ట పూజా కార్యక్రమాలు ఉంటాయని, అదే రోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని దేవాలయ కమిటీ సభ్యులు వివరించారు. శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో జానంపేట

## 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం

**- అందజేసిన గాంధీ**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 05 పజా స్వేచ్ఛ**
హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ కి చెందిన నీలిమ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవడంతో ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ ఓసీ ద్వారా మంజూరైన రూ.5 లక్షలను పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ బాధితులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా.. సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసానిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కు సహకరించిన అరికెపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సదర్ వేడుకలు ఘనంగా నిర్వహించి యాదవుల ఐక్యతను చాటాలి..

**- ఎంపీ అనిల్ కుమార్ యాదవ్**

**- షాద్ నగర్ సదర్ వేడుకలకు ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ను ఆహ్వానించిన సదర్ కమిటీ సభ్యులు**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 05 పజా స్వేచ్ఛ**
సదర్ వేడుకలను ఘనంగా నిర్వహించి యాదవుల ఐక్యతను చాటాలని రాజ్యసభ సభ్యులు (ఎంపీ) మందాడి అనిల్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈనెల 10వ తారీఖున షాద్ నగర్ ముఖ్య కూడలిలో జరిగే యాదవుల ప్రత్యేకమైన సదర్ పండుగకు రావాలని సదర్ ఆహ్వాన కమిటీ సభ్యులు ధారమోని బక్కన్న యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, నడికూడ యాదగిరి యాదవ్, షాబాద్ మల్లేష్ యాదవ్, నడికూడ రఘునాథ్ యాదవ్, తుమ్మల నరసింహులు యాదవ్ తదితరులు ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ను హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా జరుపుకునే సదర్ పండుగ రాష్ట్రంలోనూ ప్రత్యేకంగా నిలిచిందని అన్నారు. అలాగే ఈ సదర్ పండుగకు ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. యాదవుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## బీసీలను రాజకీయ చైతన్యం చేయడమే లక్ష్యం

**-బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ నియామకం**




**రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 05 పజా స్వేచ్ఛ**
షాద్ నగర్ నియోజక వర్గంలో బీసీ సేన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ యాదవ్ హాజరై మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు దాటిన ఇప్పటికీ సగానికి పైగా ఉన్న బీసీ లు మాత్రం అన్ని రంగాలలో వెనుకబడి ఉండటం పాలకులు సిగ్గుపడాలని వారు అన్నారు. ఇప్పటికైనా బీసీ చేతన్యం కావలసిన అవసరం ఉందని వారన్నారు. బీసీలంతా కమిటీలుగా ఏర్పాడి ఐక్యం కావాలని అన్నారు. బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, షాద్ నగర్ నియోజక వర్గ అధ్యక్షులు ముకొండ నరేష్, ప్రధాన కార్యదర్శిగా నరసింహచారిలను నియమించారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన నాయకులు మల్లేష్, శ్రీశైలం, కృష్ణ, యాదగిరి, మదన్ మోహన్, నందు, సాయి కుమార్, రమేష్ యాదవ్, శ్రీకాంత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# బీఎస్ఎన్ఎల్ స్పెషల్ రీఛార్జ్ ఆఫర్..
# అన్‌లిమిటెడ్ కాల్స్.. 600 జీబీ డేటా..!

### టాటా సన్స్‌లోకి అడుగుపెట్టిన నోయల్ టాటా.. అధికారికంగా ప్రకటించిన బోర్డు



టాటా గ్రూపు గౌరవ చైర్మన్ రతన్ టాటా వారసుడిగా నోయల్ టాటా నియమితులైన విషయం తెలిసిందే. తాజాగా ఆయన టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ బోర్డు లోకి అధికారికంగా అడుగుపెట్టారు. ఈ విషయాన్ని బోర్డు మంగళవారం అధికారికంగా వెల్లడించింది. టాటా సన్స్ బోర్డులోకి నోయల్ టాటా అధికారికంగా చేరినట్లు వెల్లడించింది.కాగా, ఉప్పు నుంచి సాఫ్ట్‌వేర్ వరకు వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించిన రతన్ టాటా మరణం అనంతరం టాటా ట్రస్ట్ తదుపరి చైర్మన్‌గా నోయెల్ టాటా నియమితులైన విషయం తెలిసిందే. 67 ఏండ్ల వయస్సు కలిగిన నోయల్ టాటా సరైన వ్యక్తి అని టాటా సన్స్ బోర్డు సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నది. ఇప్పటి వరకూ నోయల్..టాటా గ్రూపునకు చెందిన రిటైల్ బిజినెస్‌ను చూసుకున్నారు. ఇకపై ఆయన టాటా వ్యాపార సామ్రాజ్యాన్ని ముందుండి నడిపించనున్నారు. టాటా గ్రూప్‌ను హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ నిర్వహిస్తోంది. అందులో టాటా కుటుంబంతో అనుబంధం ఉన్న ఐదు ట్రస్టులు ఉన్నాయి. ఇందులో కీలకమైనవి రెండు. అది సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్. మరొకటి సర్ రతన్ టాటా ట్రస్ట్. టాటా సన్స్‌లో ఈ రెండింటికి ఎక్కువగా వాటాలున్నాయి. ఈ రెండు ట్రస్టులకు కంపెనీలో దాదాపు 52 శాతం వాటా ఉన్నది. ఐదు ట్రస్ట్‌లకు కలిపి టాటా గ్రూప్ హోల్డింగ్స్ కంపెనీలో మొత్తం 67శాతం వాటా ఉన్నది. రతన్ టాటా చనిపోయే వరకు టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్‌గా కొనసాగారు. నోయెల్ టాటా.. రతన్ టాటా సవతి తల్లి సిమోన్ టాటా కుమారుడు. ఆయన టాటా గ్రూప్‌తో 40 సంవత్సరాలుగా అనుబంధం ఉన్నది. కంపెనీలోని బోర్డుల్లో వివిధ హోదాల్లో పని చేశారు. ట్రెంట్, టాటా ఫైనాన్షియల్ లిమిటెడ్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌లకు ఆయన చైర్మన్‌గా ఉన్నారు. టాటా స్టీల్ అండ్ టైటాన్ కంపెనీ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్‌గా.. సర్ రతన్ టాటా ట్రస్ట్, సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ బోర్డుల్లో ట్రస్టీగా ఉన్నారు. టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆగస్ట్ 2010 నుంచి నవంబర్ 2021 సేవలందించారు.

పండుగల సీజన్ సందర్భంగా ప్రైవేటు టెలికం సంస్థలు సబ్ స్క్రైబర్స్‌కి దీపావళి సందర్భంగా ఆఫర్స్‌ని ప్రకటించారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ టెలికం రంగ సంస్థ భారతీయ సంచారం నిగమ్ లిమిటెడ్ దీపావళి సందర్భంగా యూజర్లకు సరికొత్త ఆఫర్‌ని తీసుకువచ్చింది. ఈ ఆఫర్ పండుగ తర్వాత కూడా చెల్లుబాటు కానున్నది. జియో దీపావళి ఆఫర్‌తో పోలిస్తే మెరుగైన ప్రయోజనాలను అందిస్తున్నది. బీఎస్ఎన్ఎల్ దివాలీ ఆఫర్ అక్టోబర్ 28 నుంచి నవంబర్ 7 వరకు చెల్లుబాటు అవుతుంది. యూజర్లు రూ.1,9000 రీచార్జ్ ప్లాన్‌పై రూ.100 డిస్కౌంట్‌ని ప్రకటించింది. అంటే ప్లాన్ రూ.1,899 మాత్రమే అందుబాటులో ఉంటుంది.ఈ ప్లాన్‌లో అన్‌లిమిటెడ్ వాయిస్ కాలింగ్‌తో పాటు 600 జీబీ డేటాను పొందుతారు. 365 రోజుల పాటు రోజుకు వంద




ఉచిత ఎస్ఎంఎస్ సైతం పొందుతున్నారు. ఈ ఆఫర్‌ని సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. దీపావళి స్పెషల్ ఆఫర్‌లో రూ.1,999 రీచార్జ్ వోచర్‌పై రూ.100 తగ్గింపు ఇస్తున్నట్లు పేర్కొంది ఏడాది పాటు 600 జీబీ డేటా, అపరిమిత కాల్స్, గేమ్స్, మ్యూజిక్ సైతం ఆస్వాదించొచ్చని పేర్కొంది. ఈ ఆఫర్ నవంబర్ 7 వరకు చెల్లుబాటవుతుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. వైశాట్ సహకారంతో బీఎస్ఎన్ఎల్ తొలిసారిగా డైరెక్ట్ టూ డైరెక్ట్ సర్వీస్‌ని విజయవంతంగా ట్రయల్ నిర్వహించింది. త్వరలో వినియోగదారులకు సిమ్‌కార్డ్ అవసరం లేకుండా నేరుగా డివైజ్ టూ డివైజ్ మధ్య ఆడియ, వీడియో కాల్స్ చేసుకునేందుకు వీలు కల్పించబోతున్నది. ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో ట్రయల్స్ సమయంలో బీఎస్ఎన్ఎల్ ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌ని ఉపయోగించి 36వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉపగ్రహ నెట్‌వర్క్ ద్వారా విజయవంతంగా ఫోన్ కాల్ చేసింది. అత్యవసర సేవలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఈ సర్వీసులు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని.. చిక్కుకుపోయిన వారిని తరలించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## షియోమీ ఇండియా ప్రెసిడెంట్‌గా మురళీకృష్ణన్ రాజీనామా

చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ షియోమీ అనుబంధ షియోమీ ఇండియా అధ్యక్షుడు బీ మురళీకృష్ణన్ వైదొలగనున్నారు. ఈ ఏడాది చివరికి అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటారని షియోమీ ఇండియా మంగళవారం తెలిపింది. ఆరేండ్ల పై చిలుకు షియోమీ ఇండియాలో పని చేసిన మురళీకృష్ణన్ అకడమిక్ రీసెర్చ్ వైపు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. మేనేజ్‌మెంట్‌లో డాక్టరేట్ పట్టా అందుకోవాలని మురళీకృష్ణన్ భావిస్తున్నారు. 'టెక్నాలజీ ప్లాట్‌ఫామ్స్‌పై కన్జూమర్ బిహేవియర్' అనే అంశంపై ఆయన అధ్యయనం కేంద్రం కానున్నది. అయితే షియోమీ ఇండియా అధ్యక్షుడిగా వైదొలిగినా కంపెనీకి ఇండిపెండెంట్ స్ట్రాటర్జిక్ అడ్వైజర్‌గా మద్దతునిస్తారని షియోమీ ఇండియా తెలిపింది.018లో షియోమీ ఇండియాలో మురళీకృష్ణన్ చేరారు. నాటి నుంచి 2022లో కంపెనీ ఇండియా ప్రెసిడెంట్‌గా పదోన్నతి




పొందడానికి ముందు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సహా పలు పోస్టుల్లో పని చేశారు. ఇండియాలో షియోమీ బ్రాండ్ విస్తరణలో ఆయన కీలకంగా వ్యవహరించారు. ఇటీవలే షియోమీ ఇండియా పదో వార్షికోత్సవాన్నిపూర్తి చేసుకున్నది. గతేడాది షియోమీ ఇండియా నుంచి మను కుమార్ జైన్ వైదొలిగిన తర్వాత నిష్క్రమించిన వారిలో మురళీకృష్ణన్ రెండో వ్యక్తి. అయితే మురళీకృష్ణన్ వారసుడెవరు అన్న విషయం మాత్రం షియోమీ ఇండియా వెల్లడించలేదు.

# విశ్వక్రీడల నిర్వహణకు మేము సిద్ధం'..
## ఐఓసీకి భారత ఒలింపిక్ సంఘం లేఖ

ప్రతిష్ఠాత్మక ఒలింపిక్స్ పోటీలు నిర్వహించేందుకు భారతదేశం సిద్ధమవుతోంది. స్వదేశంలో తొలిసారి విశ్వక్రీడా పండుగను జరిపేందుకు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నామని ప్రకటించిన భారత ఒలింపిక్ సంఘం ఆ దిశగా కీలక ముందడుగు వేసింది. 2036లో జరుగబోయే విశ్వ క్రీడల హక్కుల సాధన కోసం అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ కి అక్టోబర్ 1వ తేదీన లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను సమర్పించింది.ఈ విషయాన్ని మంగళవారం కేంద్ర యువజన, క్రీడల మంత్రిత్వ కార్యాలయం వెల్లడించింది. 'ఒలింపిక్ నిర్వహణ హక్కులు దక్కితే ఎన్నో లాభాలు ఉండనున్నాయి. ఆర్థికవ్యవస్థ పురోగమిస్తుంది. ఇంకా చెప్పాలంటే దేశంలోని యువతకు ఉపాధి, ఉద్యోగవకాశాలు లభిస్తాయి' అని సదరు మంత్రిత్వ శాఖ తెలిపింది.క్రికెట్ వరల్డ్ కప్‌తో పాటు ఆసియా క్రీడలను విజయవంతంగా నిర్వహించిన భారత్ ఇప్పటివరకూ ఒక్కసారి కూడా ఒలింపిక్స్ పోటీలకు ఆతిథ్యమివ్వలేదు. అందుకని ప్రధాని నరేంద్ర మోదీ




'మేము ఒలింపిక్స్ నిర్వహిస్తాం' అని 2023లోనే అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ పెద్దలకు విన్నవించారు. అందులో భాగంగానే భారత ఒలింపిక్ సంఘం విశ్వ క్రీడలు జరిపేందుకు మేము సిద్ధంగా ఉన్నమంటూ ఐఓసీకి లేఖ రాసింది.రేసులో పలు దేశాలు పారిస్‌లో ఈ ఏడాదే విశ్వ క్రీడలు ముగియగా.. 2028 ఒలింపిక్స్ లాస్ ఏంజెల్స్‌లో జరుగబోతున్నాయి.

అనంతరం ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ వేదికగా 2032లో విశ్వ క్రీడా సంబురం మొదలవ్వనుంది. ఇక 2036 ఒలింపిక్స్ నిర్వహణ హక్కులు మాత్రం ఇంకా ఖరారు కాలేదు. అయితే.. ఇప్పటికే పదుల సంఖ్యలో దేశాలు ఆతిథ్యానికి సిద్ధంగా ఉన్నామంటూ లేఖలు రాశాయని ఏఓసీ అధ్యక్షుడు థామస్ బాస్చ్ వెల్లడించాడు. దాంతో, భారత్‌కు అవకాశం దక్కుతుందా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.

# ఏడాదికో మెగా టోర్నీ

**-ఐసీసీ ఉమెన్స్ ఎఫ్‌టీపీ 2025-29 షెడ్యూల్ విడుదల**

**-మహిళా క్రికెట్‌లోనూ చాంపియన్స్ ట్రోఫీ**

**దుబాయ్:** పురుషులతో సమానంగా మహిళల క్రికెట్‌ను ప్రోత్సహిస్తున్న అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మరో కీలక ముందడుగు వేసింది. ఇక నుంచి ప్రతి ఏడాదీ మహిళా క్రికెట్‌లోనూ ఓ భారీ టోర్నీ ఉండేలా ప్రణాళికలు రచించింది. ఈ మేరకు ఐసీసీ సోమవారం ఉమెన్స్ ఫ్యూచర్ టూర్ ప్రోగ్రామ్ (ఎఫ్‌టీపీ) 2025-2029 షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఇందులో భాగంగా రాబోయే ఐదేండ్లలో




రెండు వన్డే ప్రపంచకప్పులు (2025, 2029), రెండు టీ20 ప్రపంచకప్పు (2026, 2028)లతో పాటు 2027లో చాంపియన్స్ ట్రోఫీని నిర్వహించేందుకు రంగం సిద్ధం చేసింది.027 జూన్-జూలైలో ఆరు జట్లతో తొలిసారి జరుగబోయే చాంపియన్స్ ట్రోఫీ (టీ20 ఫార్మాట్‌లో)కి శ్రీలంక ఆతిథ్యమివ్వనుంది. లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్ (2028లో) షెడ్యూల్ కూడా ఈ సైకిల్‌లో భాగం కానుంది. కొత్త సైకిల్‌లో మూడు ఫార్మాట్లలోనూ కలిసి 400 మ్యాచ్‌లు జరుగనున్నాయి. భారత్ విషయానికొస్తే ఈ ఐదేండ్ల కాలంలో సొంతగడ్డపై ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, జింబాబ్వేతో సిరీస్‌లు ఆడాల్సి ఉండగా న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, ఐర్లాండ్ పర్యటనలకు వెళ్లాల్సి ఉంది. కొత్త షెడ్యూల్ నేపథ్యంలో 2026 నుంచి మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) జనవరి నుంచే మొదలుకానుంది.

## స్పోర్ట్స్

# టెస్టుల్లో టీమిండియాను పాకిస్థాన్ ఓడిస్తుంది

**-మాజీ ఫాస్ట్ బౌలర్ వసీం అక్రమ్**



స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో భారత్ ఘోర పరాజయం పాలైంది. సుదీర్ఘకాలం తర్వాత 0-3 తేడాతో భారత్ వైట్‌వాష్ చేసి న్యూజిలాండ్ చరిత్ర సృష్టించింది. ఈ క్రమంలో పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ వసీం అక్రమ్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్పిన్ పిచ్‌లపై పాకిస్థాన్ సైతం భారత్‌ను టెస్టుల్లో ఓడిస్తుందని వ్యాఖ్యానించాడు. పాకిస్థాన్ ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న మూడు మ్యాచుల టీ20 సిరీస్ కోసం అక్రమ్ ఆస్ట్రేలియా చేరుకున్నాడు. ఈ సిరీస్‌లో స్పోర్ట్స్ ఛానెల్‌కు కామెంటేటర్‌గా పని చేస్తున్నాడు. స్పిన్ ట్రాక్‌లపై టెస్టుల్లో భారత్‌ను ఓడించే అవకాశం పాకిస్థాన్‌కు ఉందన్నారు.న్యూజిలాండ్ చేతిలో 0-3 తేడాతో పరాజయం పాలైందని పేర్కొన్నాడు. ప్రస్తుతం అక్రమ్ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. అయితే, పాకిస్థాన్ పసికూన బంగ్లాదేశ్‌పై ఓటమిని మాజీ బౌలర్ మరిచిపోయి ఉంటాడని పలువురు మాజీలు పేర్కొన్నారు. స్వదేశంలో పాకిస్థాన్‌ను 2-0 తేడాతో బంగ్లా మట్టి కనిపించగా.. ఆ తర్వాత ఆందోళనకు గురైన పీసీబీ.. ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్ నుంచి బాబర్ ఆజం, షాహీన్ అఫ్రిది, నసీమ్ షా తదితర వెటరన్ ఆటగాళ్లను పక్కన పెట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. రావల్పిండి వేదికగా జరిగిన రెండు టెస్టుల్లో వరుసగా పాక్‌పై బంగ్లా పది, ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ ఓటమిపై ప్రపంచవ్యాప్తంగా పాక్ క్రికెట్ పరువు పోయింది. అయితే, కొత్త కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి భారత జట్టు పేలవ ప్రదర్శన చేస్తున్నది. బంగ్లాదేశ్‌పై సిరీస్ విజయం తర్వాత.. న్యూజిలాండ్‌పై సైతం మంచి ప్రదర్శన చేస్తుందని భావించినా.. అంతుకు భిన్నగంగా ఘోర ఓటమిని మూటగట్టుకున్నది. మూడు మ్యాచుల్లో బ్యాటింగ్‌లో టాప్ ఆర్డర్ దారుణ విఫలమైంది. మూడు అంతకంటే ఎక్కువ మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో భారత్‌ను క్లీన్‌స్వీపన్ చేసిన జట్టుగా న్యూజిలాండ్ నిలిచింది. ఇంతకు ముందు ఇంగ్లండ్ నాలుగుసార్లు, ఆస్ట్రేలియా మూడసార్లు, వెస్టిండిస్ ఒకసారి క్లీన్‌స్వీప్ చేసింది.




Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492